జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి శుక్రవారం 28 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :47 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





# సర్కార్‌పై ఉద్యోగుల సమరభేరి



- సర్కారుతో లొల్లి.. ధర్నాలతో దద్దరిల్లి...
- ఉద్యోగులు, విద్యార్థులు, రైతుల పోరుబాట
- సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంపై కన్నెర్ర
- ప్రభుత్వ మోసపూరిత విధానాలపై సమరశంఖం
- సీపీఎస్ రద్దు, పీఆర్సీ, డీఏ అమలు తదితర హామీల జాప్యంపై కదం తొక్కిన ఉద్యోగులు
- ఇందిరాపార్క్, జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు
- జీవో -97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థులు..
- యూరియా యాప్ పనిచేయడం లేదని రైతులు..

వివరాలు లోపలి పేజీలో





## డిండి ప్రాజెక్టు వివాదాలకు చెక్.. సెక్రటేరియట్ లో కీలక భేటీ



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో నెలకొన్న సాగునీటి,భూసేకరణ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. గురువారం సెక్రటేరియట్ లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ భేటీలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాలకు నీటి విడుదల,కాల్వల పనుల పురోగతి,పెండింగ్ లో ఉన్న భూసేకరణ,నిర్వాసితులకు పరిహారం చెల్లింపు అంశాలపై లోతుగా చర్చించారు

## 22-ఏ బాధిత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రశాంత్‌రెడ్డి కృషి

- హరీష్‌రావును కలిసిన ప్రశాంత్‌రెడ్డి,బాధిత రైతులు
- సమస్య పరిష్కరించకపోతే రెండు రోజుల్లో ప్రభుత్వంపై పోరాటం: హరీష్‌రావు
- రైతుల పక్షాన నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి



## ఎల్లంపేట్ బిజెపి నేత ఇంట్లో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ దందా



- ఎస్ఓటీ దాడితో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గుట్టురట్టు
- ఒకే ఇంట్లో భారీగా సిలిండర్లు, రీఫిల్లింగ్ పరికరాలు స్వాధీనం
- నలుగురు అదుపులో.. ఇంటి యజమాని రాజేష్ పరారీ
- అక్రమ దందా వెనుక సరఫరా వ్యవస్థపై విచారణకు డిమాండ్

# వార్డు సభల్లో ఓటర్ల అభ్యంతరాల పరిశీలన

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలో గురువారం పోలింగ్ కేంద్రాల వారీగా వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలోని వివరాలు, ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, ఇతర అంశాలను అధికారులు పరిశీలించారు. సంబంధిత బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొని ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించారు.

**నోటీసులు అందుకున్న వారికి విచారణ**

ఎస్ఐఆర్‌లో భాగంగా ఇప్పటికే నోటీసులు జారీ చేసిన వ్యక్తులకు గురువారం నుంచి విచారణ ప్రక్రియ చేపట్టారు. వారి అభ్యంతరాలు, వివరణలను అధికారులు స్వీకరించారు. సంబంధిత పత్రాలు, రికార్డులను పరిశీలించి నిబంధనల మేరకు విచారణ ప్రక్రియను పూర్తి చేశారు. వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో వార్డు సభలు, విచారణ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

**పారదర్శకంగా నిర్వహించాలి**

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదిభట్ల సర్కిల్–-15 డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. నోటీసులు జారీ చేసిన ప్రతి కేసులో సంబంధిత వ్యక్తుల వాదనలు, వారు సమర్పించిన పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ప్రజల నుంచి స్పందన**

పోలింగ్ కేంద్రాల వారీగా నిర్వహించిన వార్డు సభలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని అధికారులు తెలిపారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు అవసరమైతే సంబంధిత




అధికారులను సంప్రదించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి**

**సౌభాగ్య కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్ ప్రారంభం**



**చేవెళ్ల ఆగస్టు 27(ప్రజా జ్యోతి):** మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్ కాంప్లెక్స్‌లో సున్నపు హారిక నూతనంగా ఏర్పాటు చేసిన సౌభాగ్య కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపులో ఏర్పాటు చేసిన కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్‌ను పరిశీలించి వివిధ రకాల డిజైన్లు, పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళలు కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని సమతా వెంకట్‌రెడ్డి సూచించారు. ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్‌కు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నాణ్యమైన పనులు అందిస్తే మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. మహిళలు తమలోని నైపుణ్యాలను ఉపాధిగా మలుచుకుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడంతోపాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న మహిళలను కుటుంబ సభ్యులు, సమాజం ప్రోత్సహించాలని కోరారు. సౌభాగ్య ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్ ద్వారా నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని నిర్వాహకురాలు సున్నపు హారికను అభినందించారు. ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, బక్కరెడ్డి



మాధవి యాదిరెడ్డి, ఫైండ్ల మధుసూదన్ గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మద్దెల శివనీలచింటూ, నాయకులు శివకుమార్, గజ్జెల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్లో భూ వివాదం...21రోజులుగా వృద్ధురాలు దీక్ష

**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆయిల్ బొజ్జమ్మ తన భూమి కోసం చేపట్టిన దీక్ష గురువారం 21వ రోజుకు చేరుకుంది.తన వారసుల భవిష్యత్తు కోసం ఎలాంటి స్వార్థం లేకుండా శేఖర్ గౌడ్, రవి గౌడ్ లకు సాగు నిమిత్తం భూమిని అప్పగించానని బొజ్జమ్మ తెలిపారు.అయితే కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని ఆరోపించారు.ప్రస్తుతం భూమి అసలు బాధితుల పేరిట లేకపోవడంతో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని భూమిని తిరిగి ఇప్పించాలని,బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని కోరారు.గురువారం 21వ రోజు దీక్షకు మద్దతుగా గ్రామస్తులు,యువకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ...అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.భూ వ్యవహారంపై రెవెన్యూ,పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,యుగేందర్ గౌడ్,బొమ్మ శంకరయ్య,యుగంధర్,సాయి, కృష్ణయ్య గౌడ్, తిరుపతి, శేఖర్,లచ్చయ్య గౌడ్,ఆయిల్



వెంకటేష్ గౌడ్,సుధాకర్,శ్రీను,వెంకటయ్య,గోపాల్,యాదగిరి,నరసింహ,రవి,కొత్తపేట చెన్నయ్య,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి చిత్రంలో ఉపాధ్యాయురాలి పాత్రపై ఖండించిన టీఎస్ఎస్ఓ



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** ఇరుముడి చిత్రంలో ఉపాధ్యాయురాలి పాత్రను చూపిన విధానంపై తెలంగాణ సామాజిక విద్యార్థి సంస్థ (టిఎస్ఎస్ఓ) గురువారం తీవ్ర అభ్యంతరం తెలిపింది.ఈ విషయంపై రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీ నివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు.చిత్రం అనేది సమాజంపై ప్రభావం చూపే శక్తివంతమైన సాధనమని,సామాజిక సమస్యలను,వ్యవస్థలోని లోపాలను కళాత్మకంగా చూపే స్వేచ్ఛ చిత్ర నిర్మాతలకు ఉన్నప్పటికీ, విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయులు వంటి సున్నితమైన వర్గాలను చూపించే విషయంలో మరింత బాధ్యత,సామాజిక స్పృహ అవసరమని అన్నారు.ఇరుముడి చిత్రంలో ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థినిని ఒక ప్రజాప్రతినిధి వద్దకు తప్పుడు పనుల కోసం పంపిస్తున్నట్లు చూపిన సన్నివేశం ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని,విద్యార్థుల భద్రత,గౌరవానికి సంబంధించిన విలువలను దెబ్బతీసే విధంగా ఉందని సంస్థ భావిస్తోందని తెలిపారు.ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శి,నైతిక విలువలను పెంపొందించే వ్యక్తి అని,అందువల్ల ఒక వ్యక్తి తప్పిదాన్ని మొత్తం ఉపాధ్యాయ సమాజానికి ప్రతిరూపంగా చూపించే విధమైన చిత్రీకరణలు సమాజంలో అపోహలకు దారితీయకుండా జాగ్రత్త వహించాలని కోరారు.విద్యార్థినుల గౌరవం,మహిళల ఆత్మగౌరవం, విద్యా వ్యవస్థపై సమాజానికి ఉన్న నమ్మకం వంటి అంశాలను వినోదం పేరుతో తేలికగా తీసుకోకూడదని, ఆలోచనా స్వేచ్ఛతో పాటు సామాజిక బాధ్యత కూడా సమానంగా ఉండాలని డిమాండ్ చేశారు.సంబంధిత చిత్ర బృందం ఈ అంశాన్ని మరోసారి పరిశీలించి, విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవించే విధంగా తగిన స్పందన ఇవ్వాలని టీఎస్ఎస్ఓ కోరింది.

# అర్హుల ఓట్లు తొలగింపుపై విచారణ జరపాలి


**కాంగ్రెస్ ఓబీసీ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 27 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిస్తున్నారనే ఫిర్యాదులపై ఎన్నికల సంఘం పారదర్శకంగా విచారణ జరిపి అనుమానాలను నివృత్తి చేయాలని కాంగ్రెస్ ఓబీసీ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్, జీహెచ్ఎంసీ ఇన్‌చార్జ్ గొంటి విక్రమ్ యాదవ్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా నిరక్షరాస్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపుపై ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, సరైన కారణం లేకుండా ఏ అర్హుడి పేరునూ తొలగించరాదని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా జరిగేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హుల పేర్లు తొలగించబడితే వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి, పేర్లు లేని అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానంలో దరఖాస్తు చేయించి ఓటు హక్కును కాపాడాలని పిలుపునిచ్చారు.

# అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు:

**సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణంలో ఉన్న భవనాలపై కొనసాగుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా, ఆగస్టు 27, 2026న మూడు జోన్లలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టారు.నిర్వహించిన తనిఖీల్లో 54 అనధికార నిర్మాణాలను గుర్తించారు. వీటిలో 21 అనధికార నిర్మాణాలను కూల్చివేయగా, 14 నోటీసులు జారీ చేశారు ఒక అనధికార నిర్మాణాన్ని సీజ్ చేశారు.గుర్తించిన మిగిలిన 33 కేసులను తదుపరి కూల్చివేత మరియు ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల కోసం నిర్దేశిత విధానం మరియు వర్తించే నిబంధనల ప్రకారం తీసుకుంటున్నారు.జోన్‌ల వారీగా కూల్చివేతలు
శేరిలింగంపల్లి జోన్: 9,కూకట్‌పల్లి జోన్: 6
కుత్బుల్లాపూర్ జోన్: 6,అనధికార నిర్మాణాలపై ప్రతిరోజూ క్షేత్రస్థాయి తనిఖీలు మరియు కఠిన పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత టౌన్ ప్లానింగ్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను కమిషనర్ ఆదేశించారు.భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగిస్తుంది. గుర్తించిన అన్ని అనధికార నిర్మాణాలపై నిర్దేశిత విధానం మరియు వర్తించే నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టబడతాయి.

# ప్రభుత్వ భూమి సర్వే నెం.151 సర్కారీ చెరువు శిఖంలో 2023 లో ఇచ్చిన అనుమతిని రద్దు

**జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**




**శేరిలింగంపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** 2023 లో అప్పటి అధికారులు అవినీతికి పాల్పడి స. నెం.151, దీప్తిశ్రీనగర్, హాఫీజ్ పేట్ సర్కారీ శిఖం భూమిలో స. నెం.150 పట్టా భూమిగా చూపిస్తూ అనుమతులు ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని నారాయణ్ అమిత్, జోనల్ కమీషనర్, శేరిలింగంపల్లి ని కలిసి, డిప్యూటీ కలెక్టర్ కం తహసీల్దార్ శేరిలింగంపల్లి రాసిన లేఖను స్వయంగా ఈయడం జరిగింది. ప్రభుత్వ భూమిని కాపాడడానికి సత్వర చర్యలు అవసరమని ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ దృష్టికి తేగా, ఆయన పూర్తి సమాచారం డిప్యూటీ కమీషనర్, సర్కిల్ 48, నుండి తెప్పించుకొని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.పర్మీషన్ ఇచ్చిన అధికారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి –జనం కోసం రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి సరయిన నిరభ్యంతరపత్రం లేకుండా ప్రభుత్వ భూమిలో అనుమతులు ఇచ్చిన సంబంధిత అధికారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడి అనుమతులు ఈయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. అనేకసార్లు జోనల్ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేసి పట్టుకున్నా అధికారులలో భయం లేకపోవడం వారి భరితెగింపుకు నిదర్శనమని ఆయన అంటూ... అధికారంలో ఉన్నవారు వ్యవస్థలను సర్వనాశనం చేశారని అన్నారు.

# చిన్న తిరుపతిగా విరాజిల్లుతున్న బోయిన్‌పల్లి న్యూసిటీ ఆలయం



**బోయిన్ పల్లి, ఆగస్టు 27.(ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీదేవి, గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం బుధవారం కమనీయంగా జరిగింది. ప్రధాన అర్చకుడు ఫణిస్వామి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# పేదల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

బాధితురాలికి రూ.2 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత
పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని,అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన బోదాసు మంజుల భర్త యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి రూ.2లక్షలు ఎల్ వో సి చెక్కును గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు..అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనారోగ్యంతో బాధపడే వారు ఎవరైనా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సీఎంఆర్ఎఫ్ మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి,మేరీగ గోపాల్,శ్రీరామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పాతకోటతండా గ్రామపంచాయతీకి చెందిన కాట్రావత్ పొమ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ సభ్యులు స్పందించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.అలాగే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3వేల రూపాయలు,శ్రీ సేవాలాల్ మహారాజ్ ఫౌండేషన్ ద్వారా రూ.3వేల రూపాయలు మానవతా దృక్పథంతో మృతుడి కుటుంబానికి మొత్తంగా రూ.6వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ ధర్మ నాయక్,ఉప సర్పంచ్ గోపి,ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్ కు,ఫౌండేషన్ సభ్యులకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మ నాయక్,ఉప సర్పంచ్ గోపి,ఫౌండేషన్ ప్రెసిడెంట్ జె.మోహన్,వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్,వార్డు సభ్యులు,తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఏఎస్‌బిఎల్ లెగసీ ప్రాజెక్ట్ ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్ట్ 27 (ప్రజా జ్యోతి) :** సెంట్రల్ హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏఎస్‌బిఎల్ తన కొత్త నివాస ప్రాజెక్ట్ ఏఎస్‌బిఎల్ లెగసీని ప్రారంభించినట్లు ఏఎస్‌బిఎల్ సీఈఓ, వ్యవస్థాపకుడు అజితేష్ కొరుపోలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 7.97 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో జి ప్లస్ 50 అంతస్తుల మూడు టవర్లు, 3, 4 బీహెచ్‌కే గృహాలు ఉన్నాయన్నారు. రూ.1.99 కోట్ల ప్రారంభ ధరతో అందుబాటులో ఉండే ఈ ప్రాజెక్ట్‌లో 74 వేల చదరపు అడుగుల క్లబ్‌హౌస్, 50కి పైగా సౌకర్యాలు, 73.25 శాతం ఓపెన్ స్పేస్ ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ హైదరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీలకు డిమాండ్ ఉన్నప్పటికీ, పెద్ద స్థలాల కొరత కారణంగా సరఫరా తక్కువగా ఉందన్నారు. 2017లో స్థాపితమైన ఏఎస్‌బిఎల్ ఇప్పటికే ఏఎస్‌బిఎల్ బ్రాడ్‌వే, ఏఎస్‌బిఎల్ ల్యాండ్‌మార్క్ వంటి ప్రాజెక్టులను చేపట్టినట్లు తెలిపారు. లెగసీలో స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్, ఫుట్‌సాల్, పికిల్‌బాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, క్రికెట్ నెట్స్, స్కేటింగ్ రింక్, జాగింగ్ ట్రాక్, పెట్ పార్క్ తదితర సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పాతకోట తండాకు చెందిన కాట్రావత్ పోమ్య ఈనెల 25న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం శోకంలో మునిగిపోయింది.విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొర్ర రాజేష్ ద్వారా తెలుసుకున్న డోకూరి ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించారు.మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అ కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.3,000 ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు.కష్టకాలంలో ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొర్ర శ్రీను,మల్లేష్,గణేష్,రమేష్, గోపాల్,కొర్ర హన్మ, గాసిరాం, నరేష్,భాస్కర్, రాము,సురేష్, యేందర్, రాజు, గోపి,హరి,లక్ష్మణ్ తదితర యువకులు,గ్రామ పెద్దలు తదితరులున్నారు.

# ప్రభుత్వ భూమి సర్వే నెం.151 సర్కారీ చెరువు శిఖంలో 2023 లో ఇచ్చిన అనుమతిని రద్దు

జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** 2023 లో అప్పటి అధికారులు అవినీతికి పాల్పడి స. నెం.151, దీప్తిశ్రీనగర్, హఫీజ్ పేట్ సర్కారీ శిఖం భూమిలో స. నెం.150 పట్టా భూమిగా చూపిస్తూ అనుమతులు ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని నారాయణ్ అమిత్, జోనల్ కమీషనర్, శేరిలింగంపల్లి ని కలిసి, డిప్యూటీ కలెక్టర్ కం తహసీల్దార్ శేరిలింగంపల్లి రాసిన లేఖను స్వయంగా ఈయడం జరిగింది. ప్రభుత్వ భూమిని కాపాడడానికి సత్వర చర్యలు అవసరమని ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ దృష్టికి తేగా, ఆయన పూర్తి సమాచారం డిప్యూటీ కమీషనర్, సర్కిల్ 48, నుండి తెప్పించుకొని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.పర్మీషన్ ఇచ్చిన అధికారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి -జనం కోసం రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి సరయిన నిరభ్యంతరపత్రం లేకుండా ప్రభుత్వ భూమిలో అనుమతులు ఇచ్చిన సంబంధిత అధికారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడి అనుమతులు ఈయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. అనేకసార్లు జోనల్ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేసి పట్టుకున్నా అధికారులలో భయం లేకపోవడం వారి భరితెగింపుకు నిదర్శనమని ఆయన అంటూ... అధికారంలో ఉన్నవారు వ్యవస్థలను సర్వనాశనం చేశారని అన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్బీనగర్ డివిజన్ బిజెపి కార్యదర్శి చంద్రశేఖర్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం జన్మదిన వేడుకల సందర్భంగా ఎల్బీనగర్ డివిజన్ బిజెపి పార్టీ కార్యదర్శి చంద్రశేఖర్ వారి నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి పార్టీ నేతలుగా రాజకీయ రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన మనసారా ఆకాంక్షించారు. ప్రజాసేవ చేసే అదృష్టం అందరికీ దక్కదని, ఆ అదృష్టాన్ని అందుకున్న ఇరువురు నేతలు ధన్యజీవులన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మందుల విద్యాసాగర్ కురుమ, మామిడి శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈదుల కుంట పోరాటం లో కీలక పరిణామం

సిపిఐఎం నాయకులు సి శోభన్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని ఈదుల కుంట పోరాటం లో కీలక మైన పరిణామం సంభవించింది . చెరువు పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ మొదటి నుంచి పోరాడుతున్న విషయం తెలిసిందే.. పోరాటంలో భాగంగా ఎన్ జి టి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) లో పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసింది.ఎన్జీటీ పూర్తిస్థాయి రిపోర్టు సమర్పించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.జిల్లా ఆర్డీవో పర్యావరణ ఇంజనీర్ సంయుక్తంగా ఫీల్డ్ లోకి వెళ్లి అలాగే రికార్డులను సైతం పరిశీలించి ఇది చేరువే అని నిర్ధారించి రిపోర్టును ఎన్ జి టి లో సమర్పించారు.అధికారుల రిపోర్ట్ పై సిపిఐ( ఎం) హర్షం..ఎన్ జి టి ఆదేశాల మేరకు అధికారులు చెరువు అని నిర్ధారిస్తూ రిపోర్టర్ సమర్పించడాని నీ సిపిఐఎం నాయకులు సి, శోభన్, వి, మాణిక్యం, కె కృష్ణ, ఎన్. శ్రీనివాసు లు హర్షం వ్యక్తం చేశారు... ఇప్పటికైనా చెరువు పరిరక్షణలో న్యాయం నెగ్గిందని అన్నారు... చెరువుని వరద నీటితో నింపి భూగర్భ జలాలు కాపాడాలని కోరారు.

# గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ సమన్వయ సమావేశం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో సూచించారు. గణేష్ పండుగ ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితుల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన కార్యక్రమం వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా గణేష్ మండపాల వద్ద పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.గణేష్ మండపాల వద్ద విద్యుత్ తీగలు, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, ఇతర విద్యుత్ భద్రతా అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపు, అవసరమైన చోట్ల తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా భారీగా భక్తులు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు, ట్రాఫిక్ విభాగాలతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జన మార్గాల్లో అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్య ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని వికాస్ మహతో కోరారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్, టీజీఎస్పీడీసీఎల్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, హైడ్రా తదితర శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితుల ప్రతినిధులు పాల్గొని పండుగ ఏర్పాట్లపై చర్చించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్బీనగర్ డివిజన్ బిజెపి కార్యదర్శి చంద్రశేఖర్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం జన్మదిన వేడుకల సందర్భంగా ఎల్బీనగర్ డివిజన్ బిజెపి పార్టీ కార్యదర్శి చంద్రశేఖర్ వారి నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి పార్టీ నేతలుగా రాజకీయ రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన మనసారా ఆకాంక్షించారు. ప్రజాసేవ చేసే అదృష్టం అందరికీ దక్కదని, ఆ అదృష్టాన్ని అందుకున్న ఇరువురు నేతలు ధన్యజీవులన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మందుల విద్యాసాగర్ కురుమ, మామిడి శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈదుల కుంట పోరాటం లో కీలక పరిణామం

సిపిఐఎం నాయకులు సి శోభన్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని ఈదుల కుంట పోరాటం లో కీలక మైన పరిణామం సంభవించింది . చెరువు పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ మొదటి నుంచి పోరాడుతున్న విషయం తెలిసిందే.. పోరాటంలో భాగంగా ఎన్ జి టి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) లో పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసింది.ఎన్జీటీ పూర్తిస్థాయి రిపోర్టు సమర్పించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.జిల్లా ఆర్డీవో పర్యావరణ ఇంజనీర్ సంయుక్తంగా ఫీల్డ్ లోకి వెళ్లి అలాగే రికార్డులను సైతం పరిశీలించి ఇది చేరువే అని నిర్ధారించి రిపోర్టును ఎన్ జి టి లో సమర్పించారు.అధికారుల రిపోర్ట్ పై సిపిఐ( ఎం) హర్షం..ఎన్ జి టి ఆదేశాల మేరకు అధికారులు చెరువు అని నిర్ధారిస్తూ రిపోర్టర్ సమర్పించడాని నీ సిపిఐఎం నాయకులు సి, శోభన్, వి, మాణిక్యం, కె కృష్ణ, ఎన్. శ్రీనివాసు లు హర్షం వ్యక్తం చేశారు... ఇప్పటికైనా చెరువు పరిరక్షణలో న్యాయం నెగ్గిందని అన్నారు... చెరువుని వరద నీటితో నింపి భూగర్భ జలాలు కాపాడాలని కోరారు.

# పేదల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

బాధితురాలికి రూ.2 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత
పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని,అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన బోదాసు మంజుల భర్త యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి రూ.2లక్షలు ఎల్ వో సి చెక్కును గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు..అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనారోగ్యంతో బాధపడే వారు ఎవరైనా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సీఎంఆర్ఎఫ్ మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి,మేరీగ గోపాల్,శ్రీరామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పాతకోటతండా గ్రామపంచాయతీకి చెందిన కాట్రావత్ పొమ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ సభ్యులు స్పందించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.అలాగే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3వేల రూపాయలు,శ్రీ సేవాలాల్ మహారాజ్ ఫౌండేషన్ ద్వారా రూ.3వేల రూపాయలు మానవతా దృక్పథంతో మృతుడి కుటుంబానికి మొత్తంగా రూ.6వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ ధర్మ నాయక్,ఉప సర్పంచ్ గోపి,ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్ కు,ఫౌండేషన్ సభ్యులకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మ నాయక్,ఉప సర్పంచ్ గోపి,ఫౌండేషన్ ప్రెసిడెంట్ జె.మోహన్,వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్,వార్డు సభ్యులు,తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ సర్కిల్‌లో బోవరంపేట లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 27(ప్రజా జ్యోతి )** దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట లోని ఇందిరమ్మ కాలనీ ప్రక్కన వున్న 60 గజాలలో, సర్వే నెంబర్ 576లో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. కేవలం 120 గజాల స్థలంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా నిర్మిస్తున్న +o5 అనధికార భవనాన్ని అధికారులు కూల్చివేశారు,ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మనీ కరణ్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా, చట్టాన్ని అతిక్రమించి నిర్మించే ఏ ఒక్క భవనాన్ని కూడా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలో తక్కువ విస్తీర్ణంలో (గజాలలో) అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశామన్నారు.ఒక రకమైన అనుమతులు పొంది, దానికి విరుద్ధంగా అదనపు అనధికారిక అంతస్తులు నిర్మిస్తున్న వారిని కఠినంగా గుర్తిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి, కూల్చివేతలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హౌజ్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే ఊరుకోము

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచశీ్రారావు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** ప్రతిపక్షాలపై కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత వైఖరి సరికాదు అని అన్నారు.విద్యార్థులతో కలిసి శాంతియుత నిరసనలు చేస్తామంటే మీకు ఎందుకంత భయం..? కాంగ్రెస్ పాలనపై ప్రజలకే కాదు.. మీ సొంతపార్టీ నేతలకు కూడా నమ్మకం పోయింది.మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హౌజ్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా అని అన్నారు.అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రతిపక్షాలను అణగదొక్కేయాలనుకోవడం సబబు కాదు

అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..?

మీకేమో.. అమెరికాలో దేశ విద్రోహ శక్తులను కలిసేందుకు అనుమతులు ఇవ్వాలంటారు.. కానీ మాకు సొంత రాష్ట్రంలో పిలల్ల నిరసనలకు మద్దతిస్తామంటే అడ్డుకుంటారా..? ఇదెక్కడి ప్రజాపాలన, అసలు ఈ రాష్ట్రంలోప్రజాస్వామ్యం ఉందా..? పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతిస్తాంటే.. హౌజ్ అరెస్ట్ అంటారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం దీక్ష చేస్తామంటే అనుమతులివ్వరు. ఇవాళ మా పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు పార్టీ నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

పనిచేయడం చేతగాక అణచివేతలా...? విద్యాశాఖ మంత్రిగా.. తనశాఖ నిర్వహణ చేతగాక ప్రశ్నిస్తే అరెస్ట్ చేయిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి నిజంగానే హిట్లర్ లా వ్యవహరిస్తున్నారు.నిరసన తెలిపే విద్యార్థులపై లాఠీఛార్జీలు, ప్రతిపక్ష నేతల హౌజ్ అరెస్ట్ లు చూస్తుంటే.. రేవంత్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోంది.మీకూ కేసీఆర్ గతే అని అన్నారు.

గతంలో ప్రతిపక్షాలను అణగదొక్కిన వాళ్లు ఇప్పుడు ఫాం హౌజ్ లకు పోయిండ్రు అదే బాటలో నడుస్తున్న రేవంత్ కూ అదే పరిస్థితి ఖాయం బీజేపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక మాపై అణచివేత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం.హౌజ్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఊరుకోం అన్నారు.

# బాచుపల్లిలో 'తెలుగింటి కిచెన్' ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 27(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలో రామకృష్ణ సరేపూడి నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగింటి కిచెన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. స్థానికంగా వ్యాపారాలు అభివృద్ధి చెందడం ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా, తమ నైపుణ్యాలను వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం 'తెలుగింటి కిచెన్'ను పరిశీలించిన హన్మంత్ రెడ్డి , నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం విజయవంతంగా కొనసాగి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వారాగాని వాసు, డీసీసీ జనరల్ సెక్రటరీ మౌళేశ్వర్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యప్రసాద్, చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

నాంచేరి సర్పంచ్ పులుమామిడి అశోక్



**చేవెళ్ల ఆగస్టు 27(ప్రజా జ్యోతి):** 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నాంచేరి సర్పంచ్ పులుమామిడి అశోక్ కోరారు. గురువారం బీఎల్ఓ పంబలి భారతి ఆధ్వర్యంలో నోటీసులు అందిన వారికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన యువత ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారు ఫారం-6, ఓటరు జాబితాలో వివరాల సవరణ కోసం ఫారం-8 ద్వారా అవసరమైన ఆధారాలను సమర్పించాలని తెలిపారు. సంబంధిత దరఖాస్తులను అక్టోబర్ 1లోపు అందజేయాలని సూచించారు.

# రాంపూర్ లో వరి పంట సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ





**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో చిన్న హరి మోహన్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర పాఠశాల కార్యక్రమం గురువారం నిర్వహించారు.తలకొండపల్లి వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ అధికారులు దిలీప్,వ్యవసాయ విజ్ఞాన కేంద్రం చౌహాన్ విచ్చేసి వరి పంట సాగులో మెళకువలు వివరించారు.వరి పంటలో సమగ్ర సస్యరక్షణ యాజమాన్యం అంశంపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ పాఠశాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రైతులకు పొలంలో పరిశీలన మరియు విశ్లేషణ,ప్రయోజనకర మరియు హానికర పురుగుల గుర్తింపు,పురుగుమందుల వాడకంలో జాగ్రత్తలు,దిగుబడి అంచనా మరియు రికార్డు నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.రైతులే నిర్ణయకర్తలు అనే విధానంలో చర్చ,సమాచార మార్పిడి,క్షేత్ర ప్రయోగాల ద్వారా నేర్చుకునే పద్ధతిని పాటిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలు,ఎరువులు వాడి అధిక దిగుబడి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్,వ్యవసాయ విస్తరణ అధికారి అనిత,శ్రీనాథ్,మహారాజ కంపెనీ చైర్మన్ పెద్ద హరి మోహన్ రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షులు చిన్న హరి మోహన్ రెడ్డి,గ్రామ పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్‌మైండ్స్ స్కూల్ మోకిల బ్రాంచ్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..




**శంకర్ పల్లి: ఆగస్టు 27.( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండలం మోకిలలోని మాస్టర్‌మైండ్స్ స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మోకిల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, అక్కడి ఎస్‌ఐ, సీఐ మరియు కానిస్టేబుళ్లకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. రాజు సంగాని, డైరెక్టర్ రవి యాదవ్, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా బాలురు తమ సోదరీమణులకు అండగా నిలిచి, వారి సమస్యలను పరిష్కరించడంలో సహాయం చేయాలని, వారికి రక్షణగా నిలవాలని, ప్రతి బాలికను గౌరవించాలని సూచించారు. విద్యార్థులు పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి వారి సేవలను అభినందించడం ద్వారా రక్షాబంధన్ పండుగ యొక్క సోదరభావం, పరస్పర గౌరవం, రక్షణ సందేశాన్ని చాటిచెప్పారు.

# శంకర్ పల్లి మండలం రావులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వర్క్ బుక్స్ పంపిణీ..



**శంకర్ పల్లి: ఆగస్టు 27.( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు గురువారం విద్యాశాఖ ద్వారా సరఫరా చేయబడ్డ వర్క్ బుక్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జయసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువు కొరకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నదని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంతి, మోహన్ రెడ్డి, ఆనందం, రేష్మా బేగం, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర గ్రామమే లక్ష్యంగా చంద్రధనలో పారిశుద్ధ్య చర్యలు

గ్రామంలో మౌలిక వసతులతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం

చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామంలో సర్పంచ్ సొల్లు రంగమ్మ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి,పరిశుభ్రత,ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా పలు కార్యక్రమాలు గురువారం చేపట్టారు.గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు వివిధ ప్రాంతాల్లో పేరుకుపోయిన కలుపు మొక్కలు,గడ్డి,పిచ్చి మొక్కలను నివారించేందుకు కలుపు మందు పిచికారీ చేశారు.వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలు,రోడ్ల పక్కన,కాలువల పరిసరాల్లో గడ్డి,కలుపు మొక్కలు వేగంగా పెరిగి దోమలు,పురుగులు వృద్ధి చెందే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్ వంటి మౌలిక వసతులే కాకుండా పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం కూడా ముఖ్యమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి,వార్డు సభ్యులు ఈటమోని అజయ్,ముసిలి పార్వతమ్మ వెంకటయ్య,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ప్లస్ సంస్థ నోవా 2 అల్ట్రా కోసం కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను విడుదల




హైదరాబాద్ : ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ సంస్థ ఈరోజు ఏఐ ప్లస్ నోవా 2 అల్ట్రా కోసం నోవా 2 అల్ట్రా ఎస్ డబ్ల్యు వి10 రోల్‌అవుట్‌ను ప్రకటించింది. ఇది కెమెరా స్థిరత్వం, కనెక్టివిటీ మరియు మొత్తం సిస్టమ్ అనుభవాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది. నిరంతర సాఫ్ట్‌వేర్ ఆప్టిమైజేషన్ మరియు వినియోగదారు అభిప్రాయాల ద్వారా వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో ఈ అప్‌డేట్ ఒక భాగం.ముఖ్య అప్‌డేట్‌లు సహజమైన పోర్ట్రెయిట్‌ల కోసం మెరుగుపరచిన బోకె అల్గోరిథమ్ నోవా 2 అల్ట్రా యొక్క కెమెరా అల్గోరిథమ్ మరింత సున్నితమైన, సహజమైన బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ కోసం ఆప్టిమైజ్ చేయబడింది. ఇది మరింత మెరుగైన పోర్ట్రెయిట్ ఫోటోగ్రఫీ అనుభవాన్ని అందిస్తుంది. బోకె బ్లర్ అల్గోరిథమ్‌ను సక్రియం చేసేటప్పుడు అప్పుడప్పుడు సంభవించే కనెక్టివిటీ నష్టం సమస్యను కూడా ఈ అప్‌డేట్ పరిష్కరిస్తుంది, దీనితో అనుభవం మరింత స్థిరంగా మారుతుంది. మొత్తం యూజర్ ఇంటర్‌ఫేస్‌లో మెరుగైన సున్నితత్వం స్క్రోలింగ్, యాప్ యానిమేషన్‌లు, యాప్ మార్పిడి మరియు సిస్టమ్ నావిగేషన్‌లో చేసిన ఆప్టిమైజేషన్‌లు పరికరంపై మరింత సున్నితమైన మరియు ప్రతిస్పందించే ఇంటరాక్షన్ అనుభవాన్ని అందిస్తాయి.

# కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

యువ నాయకుడు డాక్టర్"మర్రిపల్లి నరసింహ

డిగ్రీ మిత్రుడు అయిన సీఐ నాగార్జున రెడ్డిని శాలువాతో సన్మానించిన



కొత్తూరు ఆగస్టు 27 (ప్రజా జ్యోతి) కొత్తూరు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున రెడ్డిని పాత స్నేహితుడు అయినా మేకగూడ గ్రామ యువ నాయకుడు (ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్) డాక్టర్ నరసింహ మరిపల్లి మరియు మేకగూడ కాంగ్రెస్ నాయకులు గురువారం మధ్యహ్నం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నా పాత స్నేహితుడైన నాగార్జున రెడ్డి కొత్తూరు సిఐగా రావడం కొత్తూరు మండల వాసులకు సేవలందించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయనకు కొద్దిసేపు ముచ్చటించారు.డాక్టర్. నరసింహ మరిపల్లి,సీఐ నాగార్జున రెడ్డి డిగ్రీ చదువుకునే నాటి పాత స్నేహితులు కావడం ఎంతో సంతోషకరమని మేకగూడ, సంఘీ గూడా కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంటెల సత్తయ్య, యాదయ్య, మాజీ డిప్యూటీ సర్పంచ్ నరసింహ, మరిపల్లి సత్తయ్య, మల్లేష్, పీఏసీఎస్ డైరెక్టర్ మామిళ్లపల్లి శ్రీను, రాములు, రామచంద్రి, రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి



**బోయిన్ పల్లి, ఆగస్టు 27.(ప్రజా జ్యోతి):** జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు విధులు నిర్వహించేందుకు అవసరమైన చెత్త డబ్బాలు, జాడు కట్టలు, గ్లౌజులు, ఇతర రక్షణ పరికరాలు, మౌలిక సదుపాయాలు అందడం లేదని కార్మికులు వాపోయారు. దాదాపు ఆరు నెలలుగా తగిన సౌకర్యాలు లేకుండానే విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు వెంటనే పరిష్కరించాలి ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి విన్నపాలను తెలియజేశారు. ఏఈ, డీఈ అధికారులు వెంటనే స్పందించి అవసరమైన సామగ్రి, సదుపాయాలు అందించాలని కోరారు.కార్మికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వేతనాలు అందక బీఎల్ఓల ఆవేదన



**బోయిన్‌పల్లి, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి వార్డు కార్యాలయంలో గురువారం మిస్సింగ్ ఓట్లపై సమావేశం నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి, అస్మత్‌పేట్ డివిజన్లకు సంబంధించిన మిస్సింగ్ ఓట్ల ప్రక్రియపై అధికారులు, బీఎల్ఓలు, సిబ్బందితో చర్చించారు.ఈ సందర్భంగా బీఎల్ఓలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత రెండు నెలలుగా తమకు వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల వివరాల సేకరణలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

**వేతనాలు చెల్లించకపోతే ఆందోళన**

వేతనాల సమస్యను డీసీ డాక్ నాయక్ దృష్టికి తీసుకెళ్లి, వెంటనే పరిష్కరించాలని కోరారు. వేతనాలు చెల్లించకుండా అదనపు భారం మోపడం సరికాదని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ఓటరు ప్రక్రియలో విధులు నిర్వహించడం తమకు సాధ్యం కాదని బీఎల్ఓలు స్పష్టం చేశారు. రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీసీ డాక్ నాయక్, కార్యాలయ సిబ్బంది, బీఎల్ఓలతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, డివిజన్ జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్ ముదిరాజ్, నదీమ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం వైపే విద్యార్థుల అడుగులు పడాలి

ప్రముఖ వక్త హన్మంత్ రెడ్డి

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు: సీఐ నరేందర్ రెడ్డి

ఘనంగా వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు







**చేవెళ్ల ఆగస్టు 27(ప్రజా జ్యోతి):** విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకుని, వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రముఖ వక్త హన్మంత్ రెడ్డి సూచించారు. లక్ష్యసాధనలో ఎదురయ్యే సవాళ్లకు భయపడకుండా ముందుకు సాగాలని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వక్త హన్మంత్ రెడ్డి ముఖ్య వక్తగా, స్థానిక సీఐ నరేందర్ రెడ్డి చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని చేరుకునే దిశగా నిరంతరం శ్రమించాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, కళాశాల దశ నుంచే క్రమశిక్షణను జీవితంలో భాగంగా చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఖాయమన్నారు.

ముఖ్య అతిథి సీఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటి సైబర్ యుగంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని అన్నారు. చెడు సావాసాలకు, మాదకద్రవ్యాలు తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.

కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులను కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంతకుముందు సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆత్మీయ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద, సినీ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థుల ఈలలు, చప్పట్లతో కేజీఆర్ గార్డెన్ సందడిగా మారింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హౌజ్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే ఊరుకోము

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచశీద్రారావు



శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి): ప్రతిపక్షాలపై కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత వైఖరి సరికాదు అని అన్నారు.విద్యార్థులతో కలిసి శాంతియుత నిరసనలు చేస్తామంటే మీకు ఎందుకంత భయం..? కాంగ్రెస్ పాలనపై ప్రజలకే కాదు.. మీ సొంతపార్టీ నేతలకు కూడా నమ్మకం పోయింది.మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హౌజ్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా అని అన్నారు.అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రతిపక్షాలను అణగదొక్కేయాలనుకోవడం సబబు కాదు

అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..?

మీకేమో.. అమెరికాలో దేశ విద్రోహ శక్తులను కలిసేందుకు అనుమతులు ఇవ్వాలంటారు.. కానీ మాకు సొంత రాష్ట్రంలో పిల్లల నిరసనలకు మద్దతిస్తామంటే అడ్డుకుంటారా..? ఇదెక్కడి ప్రజాపాలన, అసలు ఈ రాష్ట్రంలోప్రజాస్వామ్యం ఉందా..? పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతిస్తాంటే.. హౌజ్ అరెస్ట్ అంటారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం దీక్ష చేస్తామంటే అనుమతులివ్వరు. ఇవాళ మా పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు పార్టీ నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

పనిచేయడం చేతగాక అణచివేతలా...? విద్యాశాఖ మంత్రిగా.. తనశాఖ నిర్వహణ చేతగాక ప్రశ్నిస్తే అరెస్ట్ చేయిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి నిజంగానే హిట్లర్ లా వ్యవహరిస్తున్నారు.నిరసన తెలిపే విద్యార్థులపై లాఠీఛార్జీలు, ప్రతిపక్ష నేతల హౌజ్ అరెస్ట్‌లు చూస్తుంటే.. రేవంత్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోంది.మీకూ కేసీఆర్ గతే అని అన్నారు.

గతంలో ప్రతిపక్షాలను అణగదొక్కిన వాళ్లు ఇప్పుడు ఫాం హౌజ్ లకు పోయింరు అదే బాటలో నడుస్తున్న రేవంత్ కూ అదే పరిస్థితి ఖాయం బీజేపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక మాపై అణచివేత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం.హౌజ్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఊరుకోం అన్నారు.

# ఘనంగా జననేత కళ్లెం నవజీవన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం నవజీవన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆత్మీయులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పారిశుద్ధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి నవజీవన్‌రెడ్డిని ఘనంగా అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ

హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్‌గా పనిచేసిన సమయంలో కళ్లెం నవజీవన్‌రెడ్డి ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేశారని పలువురు కొనియాడారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తమ సమస్యలను తీసుకుని ఆయన వద్దకు వెళ్లిన సందర్భాల్లో ఓపికగా వారి మాటలు విని, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నించేవారని తెలిపారు.తాగునీరు, డ్రైనేజీ,రోడ్లు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు తదితర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు స్పందిస్తూ అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించేవారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందన్నారు.

**పార్టీలకతీతంగా అందరికీ చేరువ**

రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ, అందరినీ కలుపుకుని ముందుకు సాగడం నవజీవన్‌రెడ్డి ప్రత్యేకత అని పలువురు అభిప్రాయపడ్డారు.తాను ఒక కార్పొరేటర్‌ను అనే అహంభావం ఆయన మాటల్లోగానీ, ప్రవర్తనలోగానీ ఎప్పుడూ కనిపించలేదని, సాధారణ కార్యకర్తలా ప్రజల మధ్య మమేకమై ఉండేవారని అన్నారు.డివిజన్ అభివృద్ధి కోసం వివిధ వర్గాల ప్రజలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, పెద్దలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునేవారని గుర్తుచేశారు.ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ హయత్‌నగర్ డివిజన్‌లో అజాతశత్రువుగా మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు.

**సేవా భావమే చిరునామా**

పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండాలనే సేవా భావంతో నవజీవన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ఆయన అభిమానులు తెలిపారు. కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో చేసిన సేవలు, ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. తనను కలిసేందుకు వచ్చే ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకోవడం ఆయనలోని మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు.50వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నవజీవన్‌రెడ్డి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగుతూ, హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా నవజీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులు,సన్నిహితులు, అభిమానులు,రాజకీయ సహచరులు, శ్రేయోభిలాషులతో ఆయన నివాసం సందడిగా మారింది. వచ్చిన ప్రతి ఒక్కరికీ నవజీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ,తనపై చూపిస్తున్న ఆప్యాయత, అభిమానాలను జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు గంగని శ్రీనివాస్, బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# వెల్జాల్ రామాసిపల్లి మైసమ్మ ఆలయ పునః నిర్మాణానికి పూజలు



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామ శివారులోని ప్రసిద్ధ రామాసిపల్లి మైసమ్మ ఆలయ పునర్నిర్మాణానికి గురువారం వెల్జాల్ గ్రామస్తులతో కలిసి నాయకులు పూజలు నిర్వహించారు.గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సర్పంచ్ వానరాసి రాములమ్మ,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,ఆలయ నిర్మాణం నిర్విఘ్నంగా సాగాలని కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రామాసిపల్లి మైసమ్మ ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచిందని,చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు.పాత ఆలయం శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆలయాన్ని నిర్మించాలని గ్రామస్తులు నిర్ణయించినట్లు తెలిపారు.ఆలయ నిర్మాణంలో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్లాబ్ నిర్మాణ బాధ్యతను స్వీకరించారని,మిగిలిన నిర్మాణాన్ని భక్తులు,దాతల సహకారంతో పూర్తి చేస్తామని చెప్పారు.బోనాల పండుగ వేడుకలు పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని,భక్తులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ముజిబుర్ రెహ్మాన్,ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,ఏఎంసి డైరెక్టర్ సి.వెంకటేష్ రెడ్డి,అశోక్ బాబు,విష్ణువర్ధన్,వార్డు సభ్యులు శేఖర్,శ్రీశైలం,నాయకులు ప్రకాష్ గౌడ్,పెంటయ్య గౌడ్,రాఘవేందర్ గౌడ్,పీ.రాజు,బుచ్చయ్య,పీ.సుదర్శన్,జీ.విజయ్, వద్దె సాయి,సీ.రాము,కారోబార్ రవి,పూజారి అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ ఖాతా నుంచి కుమార్తెకు రూ.24.80 లక్షలు!

డ్రైవర్ ఖాతా నుంచి కుమార్తెకు రూ.24.80 లక్షలు!

మైనింగ్ అధికారిపై ఏసీబీ ఉచ్చు

ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు

రూ.3.06 కోట్ల ఆస్తుల గుర్తింపు





**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** ఆయన ప్రభుత్వ శాఖలో కీలక అధికారి. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా పురస్కారం అందుకున్నాడు. కానీ కొద్ది రోజులకే ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదైంది. గురువారం నాడు తెలంగాణ లోని ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించిన సోదాల్లో సుమారు రూ.3.06 కోట్ల విలువైన ఆస్తులు వెలుగుచూశాయి. అధికారి డ్రైవర్ ఖాతా నుంచి ఆయన కుమార్తె ఖాతాకు రూ.24.80 లక్షలు బదిలీ అయినట్లు గుర్తించడం ఈ కేసులో కీలక మలుపుగా మారింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైన్స్ అండ్ జియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం వరంగల్ డిప్యూటీ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న బొజ్జ జయరాజుపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు.వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజాము నుంచే సోదాలు ప్రారంభమయ్యాయి. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ లోని ఈస్ట్ హనుమాన్‌నగర్‌లో ఉన్న జయరాజ్ నివాసంతోపాటు భూపాలపల్లి కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయం, సూర్యాపేట, తాండూరు తదితర ప్రాంతాల్లోని బంధువులు, సహచరులకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రదేశాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. భూపాలపల్లి మైనింగ్ కార్యాలయంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్ నేతృత్వంలోని బృందం రికార్డులను పరిశీలించింది.

**ఇల్లు నుంచి బంగారం వరకు..**

సోదాల్లో బోడుప్పల్‌లో సుమారు రూ.40 లక్షల విలువైన జీ౦2 భవనం, హైదరాబాద్ కేపీహెచ్‌బీ కాలనీలో రూ.32.81 లక్షల విలువైన ఫ్లాట్‌ను అధికారులు గుర్తించారు. కీసరలోని రెండు ప్లాట్లతో కలిపి మొత్తం ఐదు ప్లాట్లు, 3.21 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ తెలిపింది.

రూ.10.03 లక్షల నగదుతోపాటు మూడు బ్యాంకు ఖాతాల్లో రూ.71.27 లక్షల నిల్వలు బయటపడ్డాయి. పోస్టాఫీస్ పొదుపు పథకాల్లో రూ.20.86 లక్షలు, ఎల్‌ఐసీ, మ్యాక్స్ లైఫ్ పాలసీల్లో రూ.19.86 లక్షల పెట్టుబడులను గుర్తించారు. సుమారు రూ.37.23 లక్షల విలువైన 629 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, రూ.10.67 లక్షల విలువైన ఇంటి సామగ్రిని కూడా ఆస్తుల జాబితాలో చేర్చారు.

డ్రైవర్ ఖాతా నుండి బదిలీ

సోదాల సందర్భంగా జయరాజ్ డ్రైవర్ సత్తునూరి యాదయ్య మొబైల్ ఫోన్, బ్యాంకు లావాదేవీలను పరిశీలించిన ఏసీబీ అధికారులకు కీలక సమాచారం లభించినట్లు తెలిసింది. డ్రైవర్ బ్యాంకు ఖాతా నుంచి జయరాజ్ కుమార్తె ఖాతాకు పలుమార్లు కలిపి రూ.24.80 లక్షలు బదిలీ అయినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఇసుక రవాణా, సంబంధిత కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తుల నుంచి డబ్బు సేకరించి అధికారి కుమార్తె ఖాతాకు బదిలీ చేసినట్లు డ్రైవర్ విచారణలో వెల్లడించినట్టు ఏసీబీ పేర్కొంది. అయితే ఈ నగదు లావాదేవీల అసలు మూలం ఏమిటి? ఎందుకు బదిలీ చేశారు? వాటికి అక్రమ లావాదేవీలతో సంబంధం ఉందా? అనే అంశాలపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

**డాక్యుమెంట్ విలువే రూ.3.06 కోట్లు**

ఇప్పటివరకు గుర్తించిన స్థిర, చరాస్తుల మొత్తం విలువ రూ.3,06,53,177గా ఏసీబీ వెల్లడించింది. ఇది ప్రధానంగా అధికారిక, డాక్యుమెంట్ విలువ ఆధారంగా చేసిన లెక్కగా తెలుస్తోంది. బహిరంగ మార్కెట్‌లో స్థిరాస్తుల విలువ దీనికంటే మరింత ఎక్కువగా ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. జయరాజ్, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితుల పేరిట మరిన్ని ఆస్తులు ఉన్నాయా అనే కోణంలో బ్యాంకు ఖాతాలు, డిపాజిట్లు, ఆర్థిక లావాదేవీలు, స్థిరాస్తుల పత్రాలను ఏసీబీ పరిశీలిస్తోంది. గుర్తించిన ఆస్తుల మూలాలు, ఆయన చట్టబద్ధ ఆదాయంతో వాటికి ఉన్న వ్యత్యాసంపై ధ్రువీకరణ కొనసాగుతోంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆరోపణలు నిర్ధారణ అయినట్లు భావించరాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డీసీపీ...

అభ్యర్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం!

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి





**ఇబ్రహీంపట్నం ఆగస్టు 27 ప్రజా జ్యోతి:** అభ్యర్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశాన్ని, ఉజ్వల భవిష్యత్తుగా మార్చుకోవాలని మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి అన్నారు. పరీక్షా కేంద్రంలో ఈనెల 30న జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లను ఏసీపి రాజు, ఎమ్మార్వో సునీతలతో కలిసి ఆయన పరిశీలించాను. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి శేరిగూడలోని టిసిఎస్ అయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, అభ్యర్థులకు కావాల్సిన సదుపాయాలను కల్పించే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని డిసిపి అన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందు హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం ఈ యొక్క పరీక్షతో వచ్చిందని, ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసిపి తెలిపారు. మాస్ కాపింగుకు పాల్పడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాస్ కాపింగుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మాస్టర్‌మైండ్స్ స్కూల్ మోకిల బ్రాంచ్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..

**శంకర్ పల్లి: ఆగస్టు 27.(ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం మోకిలలోని మాస్టర్‌మైండ్స్ స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మోకిల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, అక్కడి ఎస్ఐ, సీఐ మరియు కానిస్టేబుళ్లకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. రాజు సంగాని, డైరెక్టర్ రవి యాదవ్, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా బాలురు తమ సోదరీమణులకు అండగా నిలిచి, వారి సమస్యలను పరిష్కరించడంలో సహాయం చేయాలని, వారికి రక్షణగా నిలవాలని, ప్రతి బాలికను గౌరవించాలని సూచించారు. విద్యార్థులు పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి వారి సేవలను అభినందించడం ద్వారా రక్షాబంధన్ పండుగ యొక్క సోదరభావం, పరస్పర గౌరవం, రక్షణ సందేశాన్ని చాటిచెప్పారు.



# డిండి ప్రాజెక్టు వివాదాలకు చెక్.. సెక్రటేరియట్ లో కీలక భేటీ

**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో నెలకొన్న సాగునీటి,భూసేకరణ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. గురువారం సెక్రటేరియట్ లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ భేటీలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాలకు నీటి విడుదల,కాల్వల పనుల పురోగతి,పెండింగ్ లో ఉన్న భూసేకరణ,నిర్వాసితులకు పరిహారం చెల్లింపు అంశాలపై లోతుగా చర్చించారు.ముఖ్యంగా దేవరకొండ,నల్గొండ నియోజకవర్గాలకు నీటి పంపిణీలో తలెత్తుతున్న అభ్యంతరాలను పరిష్కరించే దిశగా ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడి మహబూబ్ నగర్,నల్గొండ జిల్లాల్లో సాగునీటి కొరతను తీర్చడమే డిండి ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందిస్తామని,ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి,వచ్చే సీజన్ నాటికి పూర్తిస్థాయిలో నీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,మహబూబ్నగర్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర రెడ్డి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డిలు తమ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి,భూసేకరణలో జాప్యం తదితర అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.ఇరిగేషన్ సీఈ విజయభాస్కర్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతి,సాంకేతిక అంశాలు,నిధుల అవసరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి,క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని,ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఈ సమావేశంలో తీర్మానించారు.



# గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్ బలోపేతం

గొల్లపల్లి, ఊరెళ్లలో నూతన కమిటీలు

సెప్టెంబరు 9న వరంగల్ సదస్సును విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల ఇన్‌చార్జి బ్యాతల శివశంకర్ మాదిగ

**చేవెళ్ల, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణను క్షేత్రస్థాయిలో అమలు చేయించడంతో పాటు, రానున్న ఉద్యోగ నోటిఫికేషన్లలో మాదిగలకు న్యాయమైన వాటా సాధించేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల ఇన్‌చార్జి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. గ్రామస్థాయి నుంచే సంస్థను బలోపేతం చేసేందుకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గొల్లపల్లి, ఊరెళ్ల గ్రామాల్లో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఊరెళ్ల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఊరెంట అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా చేవెళ్ల వెంకట్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కార్యదర్శిగా శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా చేవెళ్ల మహేందర్‌ను ఎన్నుకున్నారు. గొల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కటికం అనిల్, ఉపాధ్యక్షుడిగా కటికం యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా గాజుల గూడెం వినయ్ కుమార్, కార్యదర్శిగా కటికం కృష్ణ, అధికార ప్రతినిధిగా కటికం వినోద్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివశంకర్ మాదిగ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో దాని అమలుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో మాదిగలకు న్యాయమైన వాటా దక్కేలా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. నూతన కమిటీలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జెండాల కింద ఐక్యంగా పనిచేస్తూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. సెప్టెంబరు 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీల పరిచయ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల మాజీ అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్, మల్లికార్జున్ మాదిగ, నరేష్ మాదిగ, నాగేష్, చందు, మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.





## ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్‌లో భారీ అవగాహన ర్యాలీ

**బోయిన్‌పల్లి, ఆగస్ట్ 27 ప్రజా జ్యోతి:** మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ పరిధిలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓం శాంతి బ్రహ్మకుమారీస్, మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్ -- నషా ముక్త్ భారత్" నినాదంతో చేపట్టిన ర్యాలీ బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్ నుంచి హస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మక్తాల ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ సౌజన్యంతో సుమారు 1,500 అడుగుల భారీ జాతీయ జెండాను ప్రదర్శించడం ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. త్రివర్ణ పతాకంతో సాగిన ర్యాలీ దేశభక్తితో పాటు డ్రగ్స్ రహిత భారత నిర్మాణానికి ఐక్యతా సందేశాన్ని చాటింది.యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన సామాజిక రుగ్మత అని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, "డ్రగ్స్‌కు నో చెప్పి.. జీవితానికి యెస్ చెప్పాలి" అని పిలుపునిచ్చారు. యువత మేల్కొంటేనే మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టగలమన్నారు.నషా ముక్త్ భారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి

మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జలంధర్ గౌడ్ మాట్లాడుతూ "డ్రగ్స్ వద్దు.. జీవితం ముద్దు" అనే సందేశాన్ని ప్రతి యువకుడూ పాటించాలని అన్నారు. నషా ముక్త్ భారత్ కేవలం నినాదంగా కాకుండా ప్రతి భారతీయుడి సంకల్పంగా మారాలని ఆకాంక్షించారు. యువత తమ శక్తిని దేశ సేవతో పాటు క్రీడల్లో రాణించేందుకు వినియోగించాలని సూచించారు. సమాజమంతా కలిసికట్టుగా పనిచేసి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ ఎస్సై శ్రీనివాస్ యాదవ్, బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జ్ ఉమ, మక్తాల ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ సభ్యులు జె. సూర్య ప్రకాష్, కె. వెంకటేష్, కె. ప్రవీణ్, ఎం. వెంకటేష్ చారి, కె. వేణు, ఆర్. శివ చారి, పి. వెంకటేష్, గ్రీన్‌వుడ్ కరస్పాండెంట్ రమేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, సంతోషి, దుర్గ, అనురాధ, రోజా, కొండమ్మ, దేవి, ఖర్టూన్, రాజకుమారి, హేమలత, అరుణ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందాలి

రక్షా బంధన్ స్ఫూర్తితో ఐక్యతను చాటాలి

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్





**చేవెళ్ల ఆగస్టు 27(ప్రజా జ్యోతి):**విద్యార్థుల్లో సోదరభావం, ఐక్యతతో పాటు దేశభక్తి పెంపొందించడమే రక్షా బంధన్ ఉద్దేశమని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ అన్నారు. 'నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనమంతా మన దేశానికి రక్ష' అనే స్ఫూర్తితో విద్యార్థులు సమాజం, దేశం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల, బాబు జగ్జీవన్‌రామ్ (బీజేఆర్), ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ముందస్తు రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షా బంధన్ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం, దేశభక్తి, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. నేటి పరిస్థితుల్లో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, చెడు సావాసాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అనిల్, మల్లేష్, శివ, లోకేష్, వివేకానంద, యశ్వంత్, ప్రేమ్‌కుమార్, అజయ్, రామ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకలతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ కార్టూనిస్ట్ నాగార్జునపు రాము

**ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి:** చిత్రకళ తో శుభాకాంక్షలు.... రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము తన చిత్రకళ ప్రతిభతో అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజేస్తూ తన మేధస్సు తో అందమైన చిత్రాన్ని పేపర్ పై నీటి రంగులతో అద్భుతంగా చిత్రీకరించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు




## రోడ్డు ప్రమాదాల నివారణకు సూచిక ఏర్పాటు!

గురునానకు వద్ద రోడ్డు రద్దీగా మారడంతో తరచూ ప్రమాదాలు

వాటికి అనుగుణంగానే సూచిక స్టిక్స్ ఏర్పాటు

ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 27 ప్రజా జ్యోతి:** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద సాగర్ హైవేపై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, రోడ్డు మధ్యలో సూచిక స్టిక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు సమక్షంలో, ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఈ యొక్క సూచిక స్టిక్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. గురునానక్ కాలేజీ ముందు వాహనాల రద్దీతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాటిని నివారించేందుకు పోలీసు, ఆర్ అండ్ బి వారి ఆధ్వర్యంలో ఈ యొక్క సూచిక స్టిక్కులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏసిపి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్ఐలు, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## హరీశ్‌రావు ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును బీఆర్ఎస్ బోడుప్పల్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోడుప్పల్‌లో నిర్వహించిన శ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల పండుగకు ఆహ్వానం మేరకు హాజరైనందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ, పార్టీ నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త చక్రపాణిగౌడ్, బంధారం శ్రీధర్‌గౌడ్, పులకండ్ల కీర్తనరెడ్డి, ఉప్పరి విజయ్, సామల మనోహర్‌రెడ్డి, జడిగె మురళీకుమార్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు అరెస్ట్

## రూ.55 వేల విలువైన వెండి గొలుసు, మోటార్‌సైకిల్ స్వాధీనం

**ఉప్పల్ ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి ) :** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనానికి పాల్పడిన ముగ్గురు యువకులను ఉప్పల్ పోలీసులు, సీసీఎస్ సిబ్బంది సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వారి నుంచి దొంగిలించిన సుమారు రూ.55,000 విలువైన వెండి గొలుసుతో పాటు ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 24వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఉప్పల్‌లోని ఎల్‌ఎఫ్‌జేసీ బస్‌స్టాప్ వద్ద ఫిర్యాదుదారు నిద్రిస్తున్న సమయంలో ముగ్గురు నిందితులు మోటార్‌సైకిల్‌పై అక్కడికి చేరుకున్నారు. నిద్రిస్తున్న వ్యక్తి మెడలోని సుమారు మూడు తులాల వెండి గొలుసును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1202/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించడంతో పాటు విశ్వసనీయ సమాచారంతో నిందితుల ఆచూకీ గుర్తించారు. ఈ క్రమంలో ఈ నెల 26న సాయంత్రం 6 గంటల సమయంలో ఉప్పల్‌లోని రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద ఏ-1 బాణాల కార్తీక్ కుమార్, ఏ-2 నాంపల్లి శివలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం 27వ తేదీ ఉదయం 8 గంటలకు ఉప్పల్ స్టేడియం మెట్రో వద్ద ఏ-3 కండ్లకోయ గణేష్ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వివరాలు

బాణాల కార్తీక్ కుమార్, వయస్సు 19 సంవత్సరాలు -- బ్యాండ్/డెకరేషన్ వర్కర్.
నాంపల్లి శివ, వయస్సు 19 సంవత్సరాలు -- గార్మెంట్స్ షాపులో సేల్స్ బాయ్.
కండ్లకోయ గణేష్, వయస్సు 19 సంవత్సరాలు -- విద్యార్థి. పోలీసుల విచారణలో నిందితులు




ముగ్గురూ చిన్ననాటి స్నేహితులని, డబ్బు అవసరాల కారణంగా దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడైంది. ఏ-1 గతంలో కూడా దొంగతనం కేసుల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురూ కలిసి బస్‌స్టాప్ వద్ద నిద్రిస్తున్న వ్యక్తిని గుర్తించి, అతని మెడలోని వెండి గొలుసును లాక్కొని పరారైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వై. రామలింగ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. రవి కుమార్, ఎస్ఐ టి. మధు, ఉప్పల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్‌తో పాటు ఉప్పల్ సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 22-ఏ బాధిత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రశాంత్‌రెడ్డి

**హరీష్‌రావును కలిసిన ప్రశాంత్‌రెడ్డి,బాధిత రైతులు**

**సమస్య పరిష్కరించకపోతే రెండు రోజుల్లో ప్రభుత్వంపై పోరాటం: హరీష్‌రావు**

**రైతుల పక్షాన నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న 22-ఏ భూ సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (బంటి) ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రాందాస్‌పల్లి, శేరిగూడ, కోహెడ, పటేల్‌గూడ తదితర గ్రామాలకు చెందిన బాధిత రైతులతో కలిసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్‌రావును ఆయన కలిసి సమస్యలను వివరించారు. 22-ఏ సెక్షన్ పరిధిలో భూములు ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పాటు రైతుబంధు,రైతుబీమా వంటి ప్రభుత్వ పథకాలు అందకపోవడం, బ్యాంకుల నుంచి రుణాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. తమ భూములపై ఉన్న ఆంక్షలను తొలగించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. 22-ఏ కారణంగా నియోజకవర్గంలోని అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు తమ భూములను అవసరమైన సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న ప్రైవేటు, పట్టా భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు వారి తరఫున పోరాడుతానని ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 22-ఏ బాధితుల వివరాలను సేకరించి, అర్హత ఉన్న భూములపై ఆంక్షలు తొలగించేలా సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. రైతులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ప్రైవేటు, రైతుల భూములను 22-ఏ పరిధిలోకి తీసుకురావడం వల్ల ఏర్పడుతున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న భూములపై 22-ఏ ఆంక్షలను తొలగించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రెండు రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి వచ్చి రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల భూముల రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, బ్యాంకు రుణాల విషయంలో ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# ఎల్లంపేట్ బిజెపి నేత ఇంట్లో అక్రమ గ్యాస్ రీఫిలింగ్ దందా

**ఎస్‌ఓటీ దాడితో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గుట్టురట్టు**

**ఒకే ఇంట్లో భారీగా సిలిండర్లు, రీఫిల్లింగ్ పరికరాలు స్వాధీనం**

**నలుగురు అదుపులో.. ఇంటి యజమాని రాజేష్ పరారీ**

**అక్రమ దందా వెనుక సరఫరా వ్యవస్థపై విచారణకు డిమాండ**



**ఎల్లంపేట్, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు రావిబొల్లారం గ్రామం ఘనాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఎల్‌పీజీ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రంపై మేడ్చల్ ఎస్‌ఓటీ అధికారులు బుధవారం అర్ధరాత్రి దాడి చేశారు. అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో చేపట్టిన ఈ దాడిలో భారీగా సిలిండర్లు, రీఫిల్లింగ్‌కు ఉపయోగించే పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. దాడిలో విజయేందర్ గుప్తా, సన్నీ గుప్తా, మనీష్ గుప్తా, విశాల్ గుప్తాలను ఎస్‌ఓటి బృందం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇంటి యజమాని గుమ్మడిదాల రాజేష్ పరారీలో ఉన్నట్లు ఎస్‌ఓటి పోలీసులు మేడ్చల్ పోలీసులకు ఇచ్చిన సమాచారంలో పేర్కొన్నారు.

### 203 సిలిండర్లు స్వాధీనం

ఎస్‌ఓటీ అధికారులు స్వాధీనం చేసుకున్న వాటిలో 9 కిలోల సామర్థ్యం కలిగిన వంటకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. హెచ్‌పీకి చెందిన సీల్ చేసిన సిలిండర్లు 60, ఖాళీ సిలిండర్లు 36, ఇండియన్ గ్యాస్‌కు చెందిన సీల్ చేసిన సిలిండర్లు 5, ఖాళీ సిలిండర్లు 5 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఏజిస్ ప్యూర్‌గ్యాస్‌కు చెందిన 15 కిలోల సామర్థ్యం ఉన్న సిలిండర్లలో 60 సీల్ చేసినవి, 32 ఖాళీవి స్వాధీనం చేసుకున్నారు. ఇవికాక ఖాళీగా ఉన్న 47 కిలోల సామర్థ్యం గల సిలిండర్లు 47, 34 కిలోల సామర్థ్యం గల ఖాళీ సిలిండర్లు 34 కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తంగా 2వందల పైగా సిలిండర్లు లభించినట్లు సమాచారం.

రీఫిల్లింగ్‌కు ప్రత్యేక పరికరాలు

సిలిండర్లతో పాటు అక్రమ రీఫిల్లింగ్‌కు వినియోగిస్తున్న నాలుగు మోటార్లు, వైర్ కనెక్షన్లు, ఒక వెయింగ్ మెషిన్, ఒక హీట్ మెషిన్‌ను ఎస్‌ఓటి బృందం స్వాధీనం చేసుకున్నారు. వివిధ గ్యాస్ కంపెనీలకు సంబంధించిన హోలోగ్రామ్ స్టిక్కర్లు కూడా ఈ దాడుల్లో పట్టుబడ్డాయి. భారత్‌గ్యాస్ హోలోగ్రామ్ స్టిక్కర్లు 50, హెచ్‌పీ హోలోగ్రామ్ స్టిక్కర్లు 47, ఇండియన్ గ్యాస్ హోలోగ్రామ్ స్టిక్కర్లు 27 ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా ఒక అశోక్ లేలాండ్ వాహనం, మూడు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. భారీ సంఖ్యలో సిలిండర్లు, రీఫిల్లింగ్ పరికరాలు, వాహనం, హోలోగ్రామ్ స్టిక్కర్లు ఒకే చోట లభించడం ఈ వ్యవహారం వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉందా? అనే అనుమానాలకు తావిస్తోంది.



### ఇంటి యజమాని పాత్రపై ఆరా

అక్రమ రీఫిల్లింగ్ కేంద్రంగా ఉపయోగించిన ఇల్లు 6వ వార్డు కౌన్సిలర్ భర్త రాజేష్ పేరున ఉన్నట్లు స్థానికంగా సమాచారం. అయితే రాజేష్‌కు ఈ అక్రమ కార్యకలాపాలతో సంబంధం ఉందా లేదా అన్న విషయాన్ని పోలీసులు విచారణ జరిపి స్పష్టం చేయవలసి ఉంది. ఆయన ఇంటిని ఎవరికి ఇచ్చారు? అద్దెకు ఇచ్చి ఉంటే అద్దెదారుల వివరాలు, గుర్తింపు పత్రాలు తీసుకున్నారా? ఇంటిని ఏ అవసరానికి వినియోగిస్తున్నారో తెలుసుకున్నారా? అనే అంశాలపై దర్యాప్తు జరగాల్సి ఉంది. ఇంటి యజమాని రాజేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు ఎస్‌ఓటి పోలీసుల బృందం మేడ్చల్ పోలీసులకు ఇచ్చిన వివరాల పత్రంలో పేర్కొనడంతో ఆయన పాత్రపై కూడా విచారణ జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దర్యాప్తులో లభించే ఆధారాలతో ఆయనకు ఈ వ్యవహారంతో సంబంధం ఉందా లేదా అన్నది తేలాల్సి ఉంది.

### సిలిండర్లు ఎక్కడి నుంచి వచ్చాయి?

ఒకే ఇంట్లో ఇంత పెద్ద మొత్తంలో సిలిండర్లు ఎలా చేరాయన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. సీల్ చేసిన సిలిండర్లతో పాటు వివిధ సామర్థ్యాల ఖాళీ సిలిండర్లు, హోలోగ్రామ్ స్టిక్కర్లు లభించడంతో వాటి మూలం, సరఫరా మార్గాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం కచ్చితంగా కనిపిస్తుంది. సిలిండర్లను ఎవరు సరఫరా చేశారు? వాటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? రీఫిల్లింగ్ చేసిన గ్యాస్‌ను ఎక్కడికి తరలించారు? ఈ కార్యకలాపాలకు ఎవరెవరు సహకరించారు? అనే కోణాల్లో దర్యాప్తు జరిగితే అక్రమ దందా వెనుక ఉన్న పూర్తి వ్యవస్థ వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

### సరఫరా గొలుసుపై దర్యాప్తు అవసరం

ఇప్పటివరకు నలుగురిని అదుపులోకి తీసుకున్నప్పటికీ, సిలిండర్లు అక్కడికి చేరిన మార్గాన్ని అధికారులు ఛేదించాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు. కేవలం రీఫిల్లింగ్ కేంద్రంలో పట్టుబడిన వారిపైనే చర్యలు తీసుకోవడం కాకుండా, సిలిండర్ల అక్రమ నిల్వ, తరలింపు, సరఫరాలో ఎవరైనా భాగస్వాములైతే వారి పాత్రను కూడా వెలికితీయాలని కోరుతున్నారు. ఘటన అనంతరం పోలీసు, సివిల్ సప్లై అధికారులు కూడా అక్కడికి చేరుకుని సిలిండర్లు, రీఫిల్లింగ్ పరికరాలను పరిశీలించి పంచనామా నిర్వహించారు. అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. 203 సిలిండర్లు, నాలుగు మోటార్లు, హీట్ మెషిన్, వెయింగ్ మెషిన్, వివిధ కంపెనీల హోలోగ్రామ్ స్టిక్కర్లు, వాహనం స్వాధీనం కావడంతో ఈ వ్యవహారం సాధారణ అక్రమ రీఫిల్లింగ్‌కు పరిమితమైందా? లేక దీని వెనుక మరింత విస్తృతమైన సరఫరా నెట్‌వర్క్ ఉందా? అనేది దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# శంకర్ పల్లి మండలం ఇరుక్కుంట తండా శంకర్ పై కేసు నమోదు, రిమాండ్..

**సీఐ. శ్రీనివాస్ రెడ్డి..**



**శంకర్ పల్లి :ఆగస్టు 27(ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం ఇరుకుంట తండా గ్రామవాసి శంకర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ పంపించిన మోకిలా పోలీసులు. సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇరుక్కుంటా తండాలో విస్లావత్ రవి తన పొలములో పనులు చేసుకుంటూ ఉండగా ఆయన అన్న శంకర్ పాత కక్షలు మనసులో పెట్టుకొని కొడవలితో రవి పై దాడి చేశారని తెలిపారు. కాగా రవికి ఎడమ భుజంపై కొడవలి వేటు పడగా తీవ్ర గాయం అయిందని చెప్పారు. కాగా శంకరును గురువారం కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతలను ఎవరైనా విఘాతం కల్పిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు.

# పారిశుధ్య కార్మికుల కొరతపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన కార్మికులు



**ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి:** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పారిశుధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటంతో పనిభారం పెరిగి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు పారిశుధ్య కార్మికులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి తమ సమస్యను వివరించారు. ప్రస్తుతం కార్మికుల కొరత కారణంగా పారిశుధ్య నిర్వహణ లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. కార్మికుల సమస్యలను విన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించి సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య సేవలు నిరంతరం కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# మిలాద్-ఉన్-నబి వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**టిపిసిసి సభ్యులు ఎండి తౌఫిక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ రఫీక్**




**ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి:** ఉప్పల్ నియోజక వర్గ పరిధిలోని రామంతాపూర్, మెయిన్ రోడ్ లోని కుతూబ్ షాహీ మజీద్ వద్ద వెంకటరెడ్డి నగర్ డివిజన్లోని నవరంగ్ గూడ లో,ఓల్డ్ రామంతాపూర్ లో, శ్రీనగర్ కాలనీలో , కెసిఆర్ నగర్ లో,మరియు హబ్సిగూడ డివిజన్ ఏక్ -మినార్ మజీద్ మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పరమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరు కుల మతాల కతీతంగా మతసామరస్యంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో యం డి. ముస్తాక్ ఆకారపు అరుణ్ పటేల్,జలీల్ పాషా హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి గుడుమని విజయ భాస్కర్ అబ్దుల్ మతీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మజీద్ కమిటీ సభ్యులు,ముస్లిం మైనార్టీ మత పెద్దలతో పాటు స్థానిక నాయకులు తదితరులతో పాటు ముస్లిం యువకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# సహజ రాఖీలు.. పర్యావరణానికి మేలు!

**పిస్తా తొక్కలు.. ధాన్యాలు.. పప్పులతో వినూత్న రాఖీల తయారీ**

**ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వేడుకలకు పిలుపు**



**చేవెళ్ల ఆగస్టు 27(ప్రజా జ్యోతి):** రాఖీ పండుగను పురస్కరించుకుని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు వినూత్న సందేశమిచ్చారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డా. ఎన్. తులసి ఆధ్వర్యంలో జీవశాస్త్ర విద్యార్థులు రూపొందించిన జీవవిచ్ఛిన్నకర రాఖీల ప్రదర్శన ఆకట్టుకుంది. పిస్తా తొక్కలు, తృణధాన్యాలు, ధాన్యాలు, పప్పుధాన్యాలు, మిరియాలు, లవంగాలు, నవధాన్యాలు, ఉన్ని, కాగితం తదితర సహజ పదార్థాలతో తయారు చేసిన రాఖీలను ప్రదర్శించారు. సహజ పదార్థాలతో సృజనాత్మకంగా పర్యావరణహిత వస్తువులను రూపొందించవచ్చని విద్యార్థులు చాటిచెప్పారు. పండుగల సందర్భంగా ప్లాస్టిక్, జీవవిచ్ఛిన్నం కాని పదార్థాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతికి అనుకూలమైన వస్తువులను వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జూనియర్, సీనియర్ విద్యార్థులకు రాఖీలు కట్టి ప్రేమ, సోదరభావం, ఐక్యతను చాటారు. 'పండుగ సంబరం.. ప్రకృతికి భారం కాకూడదు' అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# తలకొండపల్లిలో ఘనంగా జల మహోత్సవం



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జల మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని సర్పంచ్ శేఖర్ యాదవ్ అన్నారు.మిషన్ భగీరథ ద్వారా వస్తున్న నీటిని శుభ్రంగా,పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.నీటి ఎద్దడిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,పంచాయతీ కార్యదర్శి సత్యం,మిషన్ భగీరథ ఏఈ,మరియు నాయకులు రవి గౌడ్,పెరుమల్ల ఆంజనేయులు,తుమ్మ నరసింహ,మీ సేవ మల్లేష్,తిక్కల రమేష్,వార్డు సభ్యులు,లైన్ మెన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ రెండో దశలో బీఎల్ఓలతో అధికారుల సమావేశం





**బోయిన్ పల్లి, ఆగస్టు 27.(ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ రెండో దశలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు 1వ వార్డు కార్యాలయంలో గురువారం బీఎల్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొదటి దశలో వివరాలు అందజేయని లేదా వివరాలు సరిగా నమోదు కాని ఓటర్లకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటీసులను బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు అందజేశారు.

**అర్హులైన ఓట్లు మిస్ కాకుండా చూడాలి**

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వార్డుల్లోని అర్హులైన ఓటర్లను గుర్తించి, ఒక్క ఓటు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పూర్తి వివరాలను సేకరించి, ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని బీఎల్ఓలను ఆదేశించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నోటీసులతో పాటు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలని సూచించారు. నిర్ణీత ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా అర్హత ఉన్నవారు తమ ఓటు హక్కును కాపాడుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.ప్రతి ఓటూ విలువైనదే బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రతి ఓటు విలువైనదని అన్నారు. బీఎల్ఓలు ఇప్పటివరకు బాధ్యతగా విధులు నిర్వహించారని అభినందించారు. ఇకపై కూడా జాబితాలో పేరు లేని వారికి, నోటీసులు అందుకున్న ఓటర్లకు తగిన అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు తమ విలువైన ఓటు హక్కును కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు ఎస్ఐఆర్ ఇన్‌చార్జి హరి ప్రసాద్ గుప్తా, దఫేదార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ స్పిరిట్ హై స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు

ముఖ్య అతిథిగా ఎస్ ఐ చెన్న రెడ్డి



**షాబాద్ ఆగస్టు 27( ప్రజాజ్యోతి )**హోలీ స్పిరిట్ హై స్కూల్‌లో ఇన్వెస్టిచర్ వేడుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ శ్రీ చిన్నారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, హౌస్ క్యాప్టెన్లు, స్పోర్ట్స్ లీడర్లు మరియు ఇతర విద్యార్థి ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిన్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకత్వ బాధ్యతలను క్రమశిక్షణ, సేవాభావం మరియు అంకితభావంతో నిర్వహించి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత మాట్లాడుతూ, నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో అంగన్ వాడీ భవన స్లాబ్ పనులు ప్రారంభం



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని నూతన అంగన్ వాడీ భవన నిర్మాణ స్లాబ్ పనులను సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..నూతన భవనం పూర్తయితే గ్రామంలోని చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.అభివృద్ధి పనులు నాణ్యతతో,నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చూడాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,పంచాయతీ సెక్రెటరీ సత్యం,వార్డు సభ్యులు లక్ష్మీకాంత్,నాయకులు రవీందర్ యాదవ్,పెరుమల్ల రమేష్,డిగ్రీ కృష్ణ,పేరుమల్ల ఆంజనేయులు, తుమ్మ నరసింహ,కాటిక నరేష్,మీసేవ మల్లేష్,వార్డు సభ్యులు,పలు పార్టీల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

అకారణంగా అర్హులైన ఓటర్లను తొలగించకండి

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి:** బీరప్ప గడ్డ డివిజన్లోని ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ లతో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఓటర్ సవరణ కార్యక్రమానికి విచ్చేసిన ఎలక్షన్ ఇంచార్జ్ బిఎల్ ఓ లతో మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరికి ఓట్ల తొలగించవద్ద ని బిఎల్ఏ లు కూడా బిఎల్ఓ లతో సమన్వయ పరుచు కుంటూ బూతుల వారీగా డాక్యుమెంట్లు సబ్మిట్ చేయవలసిన నోటీసులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఓటర్ కు చేరే విధంగా సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితాలో ప్రతి ఒక్క అర్హునికి ఓటు వచ్చే విధంగా చేయాలని వారిని అభ్యర్థించడం జరిగింది. అదేవిధంగా కొత్త ఓటర్లు 18 ఏళ్లు ( సంవత్సరాలు) నిండిన వారు ఎవరైనా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు కొత్త ఓటర్లకు ఎటువంటి అపోహలు ఉన్న బిఎల్ఏ లు గాని బిఎల్వోలు వారికి సహకరిస్తారని తెలిపారు.కార్యక్రమంలో బీరప్ప గడ్డ డివిజన్ కు సంబంధించిన బి ఎల్ వో లు బిఎల్ఏ లు వారి ఎలక్షన్ ఇన్చార్జి లు వివిధ పార్టీ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో కొత్త ఓటర్లకు “సర్” సరికొత్త అవకాశం

ఓటర్లకు అన్యాయం జరుగకుండా చూడాలి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఆగస్ట్27,ప్రజాజ్యోతి:** నిజమైన ఓటర్లకు “సర్” తో ఎలాంటి అన్యాయం జరుగకుండా





చూడాలని మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కారణం లేకుండా అకారణంగా తొలగించకూడదని సూచించారు. అయినప్పటికీ జాబితాలో పేరు లేకుంటే ఆధారాలతో తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఉప్పల్ డివిజన్ లో గురువారం జరిగిన “సర్” వార్డు సభలకు రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.కొత్త ఓటర్లు ఎవరినైనా నమోదు చేసుకొని వారుంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు ఉపయోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజయ్య ముదిరాజ్, తుమ్మల దేవిరెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,ఖాజా మౌలానా,పబ్బతి వెంకటేష్ గుప్తా, కంచమిది శ్రీనివాస్,కడప నర్సింగ్ రావు,అలుగుల అనీల్ కుమార్,ఈగ రాజేష్, అల్వాలా భాస్కర్,బొమ్మాజీ రత్నం మహంకాళి రాజు ముదిరాజ్ తుమ్మల రాజేందర్ రెడ్డి, అన్వార్ పాషా,మహేందర్ రెడ్డి, బచ్చా రాము,చెంద్రశేఖర్ రెడ్డి,రంగుల శేఖర్, జిత్తు రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లగ్జరీ ఇంటీమేట్‌వేర్ ‘అండ్రెస్’ ప్రచారకర్తగా ఊర్వశి రౌతేలా

**ఖైరతాబాద్,ఆగస్టు27(ప్రజాజ్యోతి) :** భారత్‌కి చెందిన సరికొత్త పురుషుల లగ్జరీ ఇంటీమేట్‌వేర్ బ్రాండ్ ‘అండ్రెస్’ ను సినీ నటి, ఫ్యాషన్ ప్రముఖురాలు ఊర్వశి రౌతేలా ప్రచారకర్తగా తన తొలి కలెక్షన్ మరియు ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.799 నుంచి రూ.1,399 ధరల శ్రేణిలో 13 విభిన్న డిజైన్లతో ఈ ప్రారంభ కలెక్షన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చారన్నారు. పురుషుల లోదుస్తుల విభాగంలో సౌకర్యం, సాధారణ అవసరాలు మరియు వినియోగానికే ప్రాధాన్యత ఉండగా, ఈ బ్రాండ్ సరికొత్త లగ్జరీ అనుభూతిని పరిచయం చేస్తోందన్నారు. పురుషుల లోదుస్తుల విభాగంలో ఇప్పటివరకు ఉన్న సాధారణ రూపురేఖలకు భిన్నంగా సరికొత్త శైలిని తీసుకురావాలని ‘అండ్రెస్’ స్పష్టమైన లక్ష్యంతో అడుగులు వేస్తోందన్నారు . దీని తొలి కలెక్షన్‌లో ఆకర్షణీయమైన ప్రింట్లు, ఊహించని సరికొత్త రంగులు, వినూత్న నమూనాలు మరియు ఆకర్షణీయమైన సిల్హౌట్‌లను అత్యుత్తమ నాణ్యతతో కూడిన తయారీతో మిళితం చేశారన్నారు. పెళ్లిళ్లు, హనీమూన్లు, వార్షికోత్సవాలు, బహుమతులుగా ఇవ్వడం, డేటింగ్ మరియు ప్రయాణాల వంటి సందర్భాలను అండ్రెస్ ఒక గొప్ప అవకాశంగా చూస్తోంది. తద్వారా పురుషుల లోదుస్తులను కేవలం రోజువారీ అవసరాలకు కొనుగోలు చేసే సాధారణ స్థాయి నుంచి, ప్రత్యేక సందర్భాలలో ధరించే సరికొత్త ఇంటీమేట్‌వేర్ విభాగంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# మధుర నగర్ కాలనీలో నా వస్త్రం కలెక్షన్స్ ప్రారంభోత్సవం



**ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి:** మధురానగర్ కాలనీలో నా వస్త్రం కలెక్షన్స్ షాప్‌ను ఘనంగా ప్రారంభించిన సందర్భంగా ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ప్రారంభించారు. వస్త్రం కలెక్షన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా షాప్ ఓనర్ మైకేల్ అందుబాటులో ఉన్న స్టైలిష్ డ్రెస్ కలెక్షన్స్, కొత్త మోడల్స్ గురించి వివరించారు మధురానగర్ కాలనీ వాసులు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ షాప్‌ను సందర్శించి, నాణ్యమైన స్టైలిష్ వస్త్రాలను షాపింగ్ చేసి ఆదరించాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమం లో భాను రంజిత్ రెడ్డి భాష సుమిత్ గణేష్ సాయి కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఎస్ఆర్ నగర్ సీఐ కి రాఖీ కట్టిన చిన్నారులు

మిఠాయిలు తినిపించి రాఖీ శుభాకాంక్షలు తెలిపిన సీఐ శ్రీనివాస్ రెడ్డి





**అమీర్ పేట్,ఆగస్టు27(ప్రజాజ్యోతి) :** రాఖీ పౌర్ణమి పండుగను పునస్కరించుకొని పలువురు చిన్నారి విద్యార్థులు ఎస్ఆర్ నగర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి రాఖీ కట్టి సందడి చేసారు. ఎస్ఆర్ నగర్ లోని ఏడువియన్ పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులు గురువారం ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో సీఐ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చిన్నారుల ఆత్మీయతకు సంతోషం వ్యక్తం చేస్తూ వారికీ మిఠాయిలు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధీర్ రెడ్డి , సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్లకు “సర్” సరికొత్త అవకాశం

ఓటర్లకు అన్యాయం జరుగకుండా చూడాలి

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి: నిజమైన ఓటర్లకు “సర్” తో ఎలాంటి అన్యాయం జరుగకుండా చూడాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కారణం లేకుండా ఓటును అకారణంగా తొలగించకూడదని సూచించారు. అయినప్పటికీ జాబితాలో పేరు లేకుంటే ఆధారాలతో తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ, నాచారం, శక్తిసాయి నగర్ డివిజన్ లలో గురువారం జరిగిన “సర్” వార్డు సభలకు పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.కొత్త ఓటర్లు ఎవరినైనా నమోదు చేసుకొని వారుంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు ఉపయోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# సైబరాబాద్ నార్సింగ్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తనిఖీ

సున్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల తనిఖీలలో భాగంగా, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్,గురువారం నరసింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, స్టేషన్ పనితీరు,ట్రాఫిక్ నియంత్రణ,ట్రాఫిక్ నిర్వహణ చర్యలను సమీక్షించారు. జాయింట్ కమిషనర్‌తో పాటు అదనపు డీసీపీ టి. హనుమంత్ రావు, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, నరసింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఆంజనేయులు,ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.తనిఖీ సందర్భంగా ,జాయింట్ కమిషనర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం,పని ఏర్పాట్లు, మరియు సిబ్బంది విధులను సమీక్షించారు. ఆయన సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి,వారి బాధ్యతలు,ట్రాఫిక్ సంబంధిత విధులను నిర్వర్తిస్తున్న తీరు గురించి ఆరా తీశారు.జాయింట్ కమిషనర్ 2025--26 సంవత్సరానికి సంబంధించిన ట్రాఫిక్ చలాన్ల డేటా, ప్రమాద కేసులు,అమలుకు సంబంధించిన ఇతర వివరాలను సమీక్షించి, పోల్చి చూశారు. అమలును మరింత బలోపేతం చేయడానికి మరియు ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.నార్సింగి,దాని పరిసర ప్రాంతాల వేగవంతమైన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, జాయింట్ కమిషనర్ రోడ్ల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, ప్రజా రవాణా,ఇతర రహదారి అభివృద్ధి చర్యలతో సహా ట్రాఫిక్ మౌలిక సదుపాయాల అవసరాలను కూడా సమీక్షించారు.ఆ ప్రాంతం యొక్క పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ మౌలిక సదుపాయాలు ఉండేలా చూడటానికి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని, అభివృద్ధి కార్యక్రమాలకు చురుకుగా సహకరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.నార్సింగిలో మెరుగైన ట్రాఫిక్ నియంత్రణ,రహదారి భద్రతను నిర్ధారించడానికి, సమర్థవంతమైన ట్రాఫిక్ అమలు, క్షేత్రస్థాయిలో మెరుగైన అమలు మరియు అమలు చర్యలను నిరంతరం పర్యవేక్షించడం అవసరమని జాయింట్ కమిషనర్ నొక్కి చెప్పారు.

# బోర్ మోటార్ల కేబుల్ వైర్ల చోరీ

పల్గుట్ట గుట్టలో ఘటన.. కేసు నమోదు చేసి దర్యాప్తు





**చేవెళ్ల ఆగస్టు 27(ప్రజా జ్యోతి):** వ్యవసాయ బోర్ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన చేవెళ్ల మండలం పల్గుట్ట లో చోటు చేసుకుంది. బాధిత రైతు గుడెపు హనుమంత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. పల్గుట్ట గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి ఈనెల 24న సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం పొలానికి వెళ్లి చూడగా రెండు బోర్ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్లు కనిపించలేదు. గుర్తుతెలియని వ్యక్తులు బోర్ కేసింగ్‌ల నుంచి మోటార్లను బయటకు లాగి కేబుళ్లను చోరీ చేసినట్లు గుర్తించారు. సుమారు 960 అడుగుల కేబుల్ అపహరణ ఒక బోర్ మోటార్‌కు చెందిన సుమారు 500 అడుగులు, మరో మోటార్‌కు చెందిన 450 అడుగుల కేబుల్‌తో పాటు మరో బోర్ సమీపంలోని సుమారు 10 మీటర్ల వైర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఇదే ప్రాంతంలో పి. రాజిరెడ్డి, కేశపల్లి దర్శన్‌రెడ్డికి చెందిన బోర్ మోటార్ కేబుల్ వైర్లు, మల్కాపూర్‌కు చెందిన నరసింహరెడ్డి పొలంలోని బోర్ మోటార్ కేబుల్ కూడా చోరీకి గురైనట్లు ఫిర్యాదుదారుడి దృష్టికి వచ్చింది. పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టి తెలిసిన వ్యక్తులను విచారించినా ఆచూకీ లభించకపోవడంతో బాధితుడు ఈనెల 27న పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల గుర్తింపు, చోరీకి గురైన కేబుల్ వైర్ల స్వాధీనం కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పల్లె దవాఖానను కాపాడుకుంటాం -- కౌకూర్ ప్రజల పోరాటం

"పల్లె దవాఖానకు తాళం వేసే అధికారం ఎక్సైజ్ శాఖకు ఎవరిచ్చారు?"



**అల్వాల్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** కౌకూర్ ప్రజల కోసం ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన,ౖౖాజ సబ్ సెంటర్‌ను వెంటనే తెరవాలని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ డిమాండ్ చేశారు. కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ కార్యాలయంగా మార్చడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎక్సైజ్ కార్యాలయం వల్ల ముఖ్యంగా సీజ్ చేసిన వాహనాలను పెద్ద సంఖ్యలో నిల్వ చేయడం, వాహనాల రాకపోకలు పెరగడం, పార్కింగ్ సమస్య, రోడ్లు ఆక్రమించబడే పరిస్థితి, ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం కావడం వంటి ప్రధాన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రజలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు మరియు పాదచారులు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతంలో సీజ్ చేసిన వాహనాలను నిల్వ చేయడం వల్ల ప్రజా భద్రత, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగవచ్చని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఈ భవనాన్ని ఎక్సైజ్ కార్యాలయానికి కాకుండా వార్డు ఆఫీస్, స్ట్రీట్ లైట్స్ ఆఫీస్, యువతకు జిమ్, విద్యార్థులకు గ్రంథాలయం మరియు సానిటేషన్ కార్యాలయం వంటి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై జోనల్ కమిషనర్ శ్రీ సాంచిత్ గంగ్వార్ ౹ఖూ గారిని కలిసి వినతిపత్రం సమర్పించి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు అన్న గారు ఇచ్చిన పత్రాన్ని కూడా అందజేశారు. "మాకు దవాఖాన కావాలి -- ఎక్సైజ్ ఆఫీస్ కాదు! మాకు ట్రాఫిక్ రహిత కౌకూర్ కావాలి -- సీజ్ వాహనాల పార్కింగ్ కాదు! మోడల్ మార్కెట్ ప్రజల కోసం -- ఎక్సైజ్ శాఖ కోసం కాదు!" ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటు చేస్తే కౌకూర్ ప్రజల తరఫున మరింత బలమైన ప్రజా ఉద్యమం చేపడతామని తుడిమెళ్ల మల్లికార్జున్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మేకల శ్రీనివాస్ యాదవ్, శివరాజ్, ఆసిఫుల్లా ఖాన్, శంకర్, మహేష్, శ్రీకాంత్ తదితరులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అటు జేబీఐటి కాలేజీ.. ఇటు ఫామ్ హౌస్.. మధ్యలో నిబంధనలు మాయ మయ్యాయా

రోడ్డు అటు పక్కన జేబీఐటి కళాశాల...
రోడ్డు ఇటు పక్కన అక్రమ ఫామ్ హౌస్..
కాలేజీ పక్కనే ఫామ్ హౌస్ అధికారుల మౌనం వెనుక మతలబేంటి?
రోడ్డు పక్కనే ఫామ్ హౌస్ నిర్మాణం.. అధికారుల చూపు ఎక్కడ?
జేబీఐటి కళాశాల ఎదుట ఫామ్ హౌస్.. 111 జీవోకు తూట్లు?



**మొయినాబాద్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జేబీఐటి కళాశాల ఎదురుగా రోడ్డు పక్కనే కొనసాగుతున్న ఫామ్ హౌస్‌పై స్థానికుల్లో చర్చ మొదలైంది. రోడ్డు అటు పక్కన జేబీఐటి కళాశాల ఉండగా, ఇటు పక్కన ఫామ్ హౌస్ ఉండటంపై పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మొయినాబాద్ ప్రాంతంలో 111 జీవోకు సంబంధించిన నిబంధనలు అమల్లో ఉన్న సమయంలో, విద్యాసంస్థకు ఎదురుగా ఫామ్ హౌస్ నిర్మాణం, నిర్వహణకు సంబంధించి అనుమతులు ఉన్నాయా? భూ వినియోగం ఏ విధంగా ఉంది? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డు పక్కనే నిర్మాణం ఉండటంతో విద్యార్థులు, సిబ్బంది రాకపోకలు, వాహనాల రాకపోకల విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఫామ్ హౌస్‌కు సంబంధించిన నిర్మాణ అనుమతులు, ల్యాండ్ యూజ్, సంబంధిత శాఖల అనుమతులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు. అధికారుల మౌనం ఎందుకు?
జేబీఐటి కళాశాల ఎదుట ఉన్న ఫామ్ హౌస్ విషయంలో సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 111 జీవో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం లేదా కార్యకలాపాలు ఉన్నాయా అనే విషయాన్ని అధికారులు తేల్చాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలని, లేదంటే అన్ని అనుమతులు సక్రమంగా ఉన్నాయని స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి!

మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 27(ప్రజా జ్యోతి):**ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి కోరారు. ఎస్ఐఆర్ లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులు, బూత్‌ల వారీగా నిర్వహించిన ఓటర్ల జాబితా పరిశీలన, వెరిఫికేషన్ సమావేశాల్లో మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని, ఏమైనా తప్పులు ఉంటే సకాలంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.4,825 మందికి నోటీసులు చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో 4,825 మంది ఓటర్లకు నోటీసులు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్, సహాయ ఓటర్ నమోదు అధికారి బి. యాదగిరి తెలిపారు. నోటీసులు ప్రతి ఓటరుకు పూర్తిస్థాయిలో అందేలా చూడటంతోపాటు.. సవరణలు, అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు. బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాను చదివి వినిపించి వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, ఎం. కళ్యాణి, మున్సిపల్ మేనేజర్లు ఉమేందర్‌సింగ్, నరేందర్, బి ఎల్ ఓలు, నాయకులు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ పార్టీ నిరసన



**ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా: సెప్టెంబర్ 1: తెలంగాణ భవన్‌లో లోగో ఆవిష్కరణ, 7 రోజుల కార్యక్రమాలపై ప్రారంభ ప్రెస్‌మీట్.సెప్టెంబర్ 2: నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, బహిరంగ కరపత్రాల పంపిణీ, 420 ఫీట్ల ఫ్లెక్సీల ప్రదర్శన.సెప్టెంబర్ 3: వ్యవసాయ విధ్వంసంపై రైతు నిరసనలు, 22 ఏ సీడ్ల భూముల కోసం హైదరాబాద్‌లో ధర్నాలు. సెప్టెంబర్ 4: విద్యార్థులు, వికలాంగులు, మహిళలతో నిరసనలు.సెప్టెంబర్ 5: విద్యార్థులు, యువత ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు.సెప్టెంబర్ 6: ఆదిలాబాద్, హైదరాబాద్‌తో పాటు గ్రామస్థాయిలో వివిధ నిరసన కార్యక్రమాలు.సెప్టెంబర్ 7: ప్రజావాణిలో 420 హామీల అమలుపై వినతిపత్రాల సమర్పణ.సెప్టెంబర్ 8: జిల్లా కేంద్రాల్లో 7 రోజుల కార్యక్రమాలపై ప్రెస్‌మీట్ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడం.ఈ కార్యక్రమాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

# రామంతపూర్‌లో వార్డు సభలకు హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్

నిజమైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలి మహమ్మద్ రఫీక్



**ఉప్పల్,ఆగస్టు27,ప్రజాజ్యోతి:** రామంతపూర్ డివిజన్‌లో గురువారం నిర్వహించిన " సర్ " వార్డు సభలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ హాజరై ఓటర్ల సమస్యలను పరిశీలించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, అర్హత కలిగిన నిజమైన ఓటర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని, సరైన కారణం లేకుండా ఏ ఒక్కరి ఓటును తొలగించకూడదని అధికారులకు సూచించారు. అదేవిధంగా, ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినట్లయితే అర్హతకు సంబంధించిన తగిన ఆధారాలతో వెంటనే దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ప్రజలకు మహమ్మద్ రఫీక్ సూచించారు. కొత్త ఓటర్లకు ప్రత్యేక అవకాశం 18 సంవత్సరాలు నిండిన అర్హత కలిగిన యువత, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. "అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలి... నిజమైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు... ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున నిలబడుతుంది" అని మహమ్మద్ రఫీక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర భాస్కర్, మిట్టు గౌడ్, సామ్యూల్, ఆదినారాయణ గౌడ్, కేబుల్ అశోక్, గాయత్రి గౌడ్, ఎం.డి. షకీల్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చీపునూంతలలో మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు శాశ్వత లైటింగ్



**తలకొండపల్లి,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చీపునూంతల గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆధ్వర్యంలో గురువారం మెయిన్ రోడ్డు కమాన్ నుండి గ్రామం వరకు కంటిన్యూగా శాశ్వత లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామస్తుల సౌకర్యార్థం,రాత్రివేళల్లో ప్రయాణికులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల కమిటీ అధ్యక్షుడు

**పోషమొల్ల శ్యామప్ప ఉపాధ్యక్షుడు టి పరుశురాం**

**బషీరాబాద్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పోషమొల్ల శామప్ప, ఉపాధ్యక్షుడు టి పరశురాం, సహకార దర్శి పోతుల మహేందర్ ,మండల సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు పోతురాజు భీమప్ప, హరిజన్ భీమప్ప, ప్రధాన కార్యదర్శి,రాములు, కార్యదర్శిమైసప్ప, సహ కార్యదర్శి శానప్ప, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మల్లేష్, బషీరాబాద్ మండల ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కృష్ణ, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇన్చార్జి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గట్టగల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవీణ్, ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు, మాదిగ గట్ట గళ్ళ ప్రశాంత్, మండల మాజీ అధ్యక్షుడు నర్సింలు, మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు రాములు మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గట్టగల ప్రశాంత్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తరాన్ని ఉద్యమంలోకి తీసుకువచ్చి శక్తివంతమైన ఉద్యమ సైనాని తయారు చేయాలని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు శక్తివంతంగా తయారు చేయగలరని మందకృష్ణ మాదిగ అన్న గారు పిలుపునివ్వడం జరిగింది. వచ్చే నెల సెప్టెంబర్ 9న చలో వరంగల్ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జాతీయ మహాసభ ను విద్యావంతులు చేద్దాం అని అన్నారు. అట్టి కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పేర్కొన్నారు. దురహంకారము కులవ్యక్షత సాంఘిక సమానతలు లేని సమాజం నిర్మించుకుందామని అన్నారు మందకృష్ణ మాదిగ అన్నగారు 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ పోరాడి వర్గీకరణ ఫలాలు 59 కులలకు సమానంగా ఇప్పుడు అందుతున్నాయని అన్నారు. మాదిగలు విద్య ఉద్యోగం రాజకీయ వ్యాపారం రంగలు రాణించాలని పిలుపునిచ్చారు మాదిగల అస్తిత్వము ఆత్మగౌరవం కోసం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మరింత క్రియాశీలకంగా పనిచేయాలని అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మార్పీఎస్ నాయకత్వం పూర్తి



బాధ్యత వహించాలని ప్రభుత్వాలు మాదిగలకు అన్యాయం చేసిన ప్రతిసారి గలం విప్పించే శక్తిగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వికారాబాద్ జిల్లా కో ఇన్చార్జి శివాజీ రవణ్ మాదిగ, నర్సింలు, యాదప్ప బోనప్ప, గోపాల్ ,వెంకటప్ప వెంకటయ్య మొగులప్ప, అర్జున్ మంజునాథ్, నరేష్ జగదీష్ నర్సింలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి

**పలు రికార్డులు పరిశీలన**

**రికార్డ్స్ కేసు దర్యాప్తు విషయాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలి**

**కావలసిన దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి**

**విధుల్లో అలసత్వం లేకుండా సమయపాలన పాటించాలి**

**పోలీస్ శాఖపై నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించాలి**

**పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి.**

**తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య**




**బషీరాబాద్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య గురువారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని వివిధ రికార్డులు, కేసులకు సంబంధించిన ఫైల్స్, దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.కేసుల దర్యాప్తు సందర్భంగా పాటించాల్సిన విధానాలు, రికార్డుల నిర్వహణ, దర్యాప్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు అందించారు. తనిఖీలో గుర్తించిన కొన్ని లోపాలు, కరెక్షన్స్ను వెంటనే సరిచేసి, ఇకపై రికార్డులు మరియు కేసు దర్యాప్తు విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.అలాగే పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను డీఎస్పీ వివరించారు. నేరాల నివారణ, నేరాల దర్యాప్తు, అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అవసరమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి సూచించారు.తదుపరి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందితో వారి వారి వర్టికల్స్కు సంబంధించిన విధులు, బాధ్యతలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన వర్టికల్లో నిర్వహించాల్సిన పనులు, రికార్డుల నిర్వహణ, విధులను సమర్థవంతంగా మరియు బాధ్యతాయుతంగా నిర్వర్తించే విధానం గురించి డీఎస్పీ అడిగి తెలుసుకున్నారు. విధుల్లో అలసత్వం లేకుండా, సమయపాలనతో, సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖపై నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించాలని డీఎస్పీ సూచించారు.అదేవిధంగా పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, కేసులలో ఆధారాలను శాస్త్రీయంగా సేకరించడం, కోర్టు కేసుల పురోగతిపై నిరంతరం దృష్టి సారించడం, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్గా ఉంచడం వంటి అంశాలపై కూడా సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి , బషీరాబాద్ ఎస్ఐ కె. విఠల్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ పనితీరును మరింత మెరుగుపరచడానికి డీఎస్పీ అందించిన సూచనలు మరియు సలహాలను తప్పనిసరిగా అమలు చేస్తామని సిబ్బంది తెలిపారు.

# టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా

టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఇందిరా పార్క్ వద్ద జరిగిన భారీ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిశ్రీ మారం జగదీశ్వర్, చైర్మన్, శ్రీ ఎలూరి శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ, డా. ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్), టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీలిబి శ్యామ్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, తమ ఉద్యోగులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఇప్పటికే ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, కానీ ప్రభుత్వం తాత్సారం చేస్తుందని అన్నారు. తమ ప్రధాన డిమాండ్ల గురించి ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా ఎన్నోసార్లు మెమోరండం సమర్పించామని తెలిపారు.

తెలంగాణ ఉద్యోగులు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు.

**మన ప్రధాన డిమాండ్లు:**

1. కొత్త పీఆర్సీ అమలు
2. పెండింగ్లో ఉన్న 6 డీఏల విడుదల
3. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ
4. ఉద్యోగ ఆరోగ్య కార్డుల పూర్తి స్థాయి అమలు
5. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్
6. జీవో నెం. 25 సవరణ, జీవో నెం. 190 అమలు

తక్షణమే చర్యలు తీసుకొని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు దాదాపు పది వేల మంది హాజరయ్యారు.

ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై టీజీఈ జేఏసీ హైదరా బాద్




సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా చైర్మన్, శ్రీ విక్రమ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీ వూటు యశ్వంత్ నాయకత్వం వహించారు. హైదరాబాద్ సిటీ కన్వీనర్ శ్రీ గండూరి వెంకటేష్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ కృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీ రామారావ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎంతోకా లంగా ఎదురు చూస్తు న్న 2వ పీఆర్సీని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 6 డీఏలను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకుల కస్తూరి వెంకటేశ్వర్లు. సత్యనారాయణ గౌడ్ సహదేవ్ డాక్టర్ హరికృష్ణ శ్రీరామ్ రెడ్డి వెంకటరమణ ఏమే ఖాదర్ మంజులా రెడ్డి శైలజ ఉమా రెడ్డి వరలక్ష్మి స్వరూప లక్ష్మి. అపరంజిత. అమరేందర్. నరసింహస్వామి. రాజు అవినాష్ విజయ్ మహేష్ గౌడ్. రాజ్ కుమార్ కుతాడి శ్రీనివాస్. డి నరేందర్. కొండల్ రెడ్డి. బాల్రాజ్ రాజు. ఆశన్న మల్లికార్జున్ రెడ్డి. పూనం పేరయ్య గౌస్ డాక్టర్ జోషి. సత్యనారాయణ దేవేంద రవికుమార్. ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఆగస్టు 27 న ఉద్యోగ పెన్షనర్ల చలో ఇందిరాపార్క్ మహాధర్నా

మన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ౦+జుజీూజ ఆధ్వర్యంలో ఆగస్టు 27న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా నిర్వహించబడుతుంది.

హైదరాబాద్ జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు అందర్నీ కలిసి మరో ఉద్యమానికి రావాలని చెప్పి పిలుపునిచ్చిన. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్. ఈరోజు మీద డిపార్ట్మెంట్లో ఐటిఐ మల్లెపల్లి క్యాంపస్. ఐ ఎన్ పి ఆర్ డిపార్ట్మెంట్. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్. ఆర్ అండ్ బి. ఆర్టిఏ ఖైరతాబాద్. వాటర్ వర్క్స్ చలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ కార్యక్రమంలో భాగంగా ప్రచార కార్యక్రమం

మన ప్రధాన డిమాండ్లు:

2వ ౣ=జను వెంటనే అమలు చేయాలి.

పెండింగ్లో ఉన్న 6 ణూ వెంటనే విడుదల చేయాలి.

జూా రద్దు చేసి ౫ూను పునరుద్ధరించాలి.

నూతన జుఌూను సమర్థవంతంగా అమలు చేయాలి.

ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

ఈ కార్యక్రమంలో ఏఔఎ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు. ఎంప్లాయ్మెంట్ డిపార్ట్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు ౢ. శ్రీనివాస్. భీమ్ సింగ్. పేరయ్య యాదవ్. గోపాల్ కృష్ణ. మహమ్మద్ అబ్దుల్ ఖాదర్. నిరంజన్ రెడ్డి. గౌతమ్. వెంకటరమణ. రవీందర్ కుమార్. తదితరులు పాల్గొన్నారు

అలాగే సంఘాల రాష్ట్ర నాయకులు హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాలో పాల్గొని మన ఐక్యతను చాటాలని విజ్ఞప్తి. ఐక్యంగా నిలబడదాం... ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం... మన హక్కులు మనమే సాధించుకుందాం.

# కలెక్టర్ కు రాఖీ కట్టిన జిల్లా అధికారులు



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 27(ప్రజా జ్యోతి):** రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ తివారి ను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డీపీఓ జయసుధ, డీపీఆర్ఓ చెన్నమ్మ, వ్యవసాయ అధికారి కవిత తదితరులు కలెక్టర్ను కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు, సిబ్బందికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు కూడా కలెక్టర్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చిన్ననాటి నుండే సోదర భావంతో మెలగాలి

**గాజిపూర్ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

**విద్యార్థులకు రాఖీలు కట్టిన గ్రామ సర్పంచ్ హేమలత**



**తాండూరు ఆగస్టు 27 ప్రజా జ్యోతి :-** విద్యార్థులు చిన్ననాటి నుండే అందరు కూడ సోదర భావంతో మెలగాలని పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ హేమలత లాల్ రెడ్డి సూచించారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని అన్నా చెల్లెలు అక్క తమ్ముడి ఆత్మీయ అనురాగాలకు ప్రతికగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా జరుపుకునే రక్షాబంధన్ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. సుదూర ప్రాంతాల నుండి పుట్టింటికి వచ్చే ఆడపడుచులతో ఆ ఇంటిలిపాది జరుపుకునే సందడి పండుగ అని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా చిన్ననాటి నుండే ఒకరినొకరు సోదర భావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు చెప్పారు.

# 305 పోలింగ్ కేంద్రాల్లో ఎస్ఐఆర్ గ్రామ, వార్డు సభలు..

**ఓటరు జాబితా పరిశీలన, అర్హుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి**



**పరిగి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గురువారం పరిగి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 305 పోలింగ్ కేంద్రాల్లో వార్డు, గ్రామసభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సభల ద్వారా ముసాయిదా ఓటరు జాబితాల పరిశీలన, అర్హులైన కొత్త ఓటర్ల గుర్తింపు, జాబితాలోని వివరాల ధృవీకరణ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా పి.ఎస్. నెం. 194 మిట్టకోడూరు, పి.ఎస్. నెం. 251 రావులపల్లి గ్రామపంచాయతీ, పి.ఎస్. నెం. 230 రంగంపల్లి పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎన్నికల అధికారులు పాల్గొని ఓటరు జాబితాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. పారదర్శకమైన ఓటరు జాబితా తయారీ లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), పరిగి శాసనసభ నియోజకవర్గం ఒ వికారాబాద్ డివిజన్ ఆర్డీఓ వాసుచంద్ర తెలిపారు.

# 8వ వార్డులో ఎస్ఐఆర్ వార్డు సభ




**పరిగి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** 8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ ఆధ్వర్యంలో గురువారం 8వ వార్డులో ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా వార్డులోని ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించి, ప్రజాస్వామ్య హక్కైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి, అంజి మహమ్మద్ ముస్తఫా మహబూబ్, కాశీఫ్, ముజామిల్ ,నాసిర్, బిఎల్ ఓ సమ్రీన్బే అషు బేగం, సేవియా ప్రజలు, అధికారులు, నాయకులు, వార్డు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.